నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

1

వరంగల్

సోమవారం ఫిబ్రవరి 24, 2025



చిత్ర కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

- క్రియేటీవ్ ఆర్టిస్టు అసోసియేషన్ వ్యవస్థాపకుడు దీన్‌దయాల్

- కళాకారుని కూతురు వివాహానికి రూ.40వేల సాయం

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఉపాధి కరువై కుటుంబ పోషణకు ఇబ్బందులు పడుతున్న చిత్ర కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని వరంగల్ జిల్లా క్రియేటివ్ ఆర్టిస్టు అసోసియేషన్ వ్యవస్థాపకుడు సరిగోమ్ముల దీన్‌దయాల్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం గ్రేటర్ వరంగల్ పైడిపల్లి ప్రాంతానికి చెందిన చిత్ర కళాకారుడు ఎర్ర రవీందర్ కూతురు వివాహం జరుగగా ఆర్టిస్టు అసోసియేషన్ తరపున రూ.40వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు దీన్‌దయాల్ మాట్లాడుతూ చిత్ర కళాకారుడు ఎర్ర రవీందర్ గత ఏడాది అనారోగ్యంతో మరణించగా, శనివారం తన కూతురు వివాహానికి అసోసియేషన్ తరపున రూ.40వేలు అందించినట్లు తెలిపారు. వరంగల్ జిల్లాలో ఒకప్పుడు 500కుపైగా చిత్ర కళాకారులు ఉండేవారని, ప్రస్తుతం 10నుండి 20మంది మాత్రమే ఉన్నారని, మిగతా వారికి సరైన జీవనోపాధి లేక ఇబ్బందులు పడుతున్నందున ప్రభుత్వం రుణాలు ఇచ్చి సహాయం అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. చిత్ర కళాకారులకు ఇన్సూరెన్స్, ఆరోగ్య భీమా,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో క్రియేటివ్ ఆర్టిస్టు అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కొండపాక మధు కార్యదర్శి కటారి శ్రీనివాస్ కోశాధికారి మొగిలిచర్ల శివప్రసాద్ ఉపాధ్యక్షుడు జట్టి శ్రీశ్రీ, జెయింట్ సెక్రటరీ రెడ్డి జగదీశ్వర్ ప్రతినిధులు వెంకన్న, చిన్న, నర్ర సాగర్, మాడిశెట్టి రమేష్, ఐత రాజేష్, శ్యామ్, రామకష్ణ, సత్యం, రాజేష్, చందర్, ప్రవీణ్, చందర్, వెంకట్, సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.



టీజీ సెట్ పరీక్షను పరిశీలించిన జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఆదివారం 5,6,7,8,9వ తరగతి ప్రవేశమునకుగాను జరిగిన ఎంట్రన్స్ టెస్టును వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదాదేవి పరిశీలించారు. ఈ సందర్భంగా మౌలిక సదుపాయాలు, పరీక్ష నిర్వహణను పరిశీలన చేశారు. అనంతరం ఆమె నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.ఈ పరీక్షకు మొత్తం 649మంది విద్యార్థులు హాజరు కాగా పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ పి.అపర్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ టి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.



ఆటలతో స్నేహ సంబంధాల ఏర్పాటు

నవతెలంగాణ-కాశిబుగ్గ

క్రీడలతో శారీరక మానసిక దఢత్వంతో పాటు స్నేహ సంబంధాలు ఏర్పడతాయని గ్రేటర్ వరంగల్ 35వ డివిజన్ ఇండిపెండెంట్ కాంటెస్టెడ్ కార్పోరేటర్ అభ్యర్థి మెరుగు అశోక్ అన్నారు. ఆదివారం ఖిలా వరంగల్ మైదానంలో గ్రీన్ వారియర్స్ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన గ్రీన్ వారియర్స్ ప్రైమరీ లీగ్ సీజన్ 1 క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించగా అశోక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పోటీలలో కాశిబుగ్గ ప్రాంతానికి చెందిన వినయ్ మొదటి బహుమతి గెలుపుండగా గోపాల స్వామి గుడి (కొత్తవాడ) రెండవ బహుమతి గెలుపొందారు. టోర్నమెంట్లో రన్నర్లకు, విన్నర్లకు మెరుగు అశోక్ బహుమతులు పంపిణీ చేసి, విజేతలను అభినందించారు. కార్యక్రమ నిర్వాహకులు మల్యాల వరప్రసాద్, బైరి హేమంత్ టోర్నమెంట్ స్పాన్సర్స్ దిద్ది నరేందర్, శ్రావణ్, షాహీద్, గుండు శివప్రసాద్, పెండ్యాల యుగంధర్, అట్లా రాజు లకు ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేశారు.



ఆలయ పునర్నిర్మాణానికి విరాళాలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని దూడల మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధి పునర్నిర్మాణానికి గోపనపల్లికి చెందిన క్రీశే.వర్కాల రాజేందర్ జ్ఞాపకార్థం ఆయన భార్య సరోజన, కొడుకు, కోడలు రమేష్-రజిని రూ.5,116 ఆర్థికసాయం అందజేశారు. అదే గ్రామానికి చెందిన గుజ్జ ప్రభాకర్-మంజుల దంపతులు రూ.5,116 విరాళంగా అందజేశారు. వరంగల్‌కు చెందిన సంగ సమ్మయ్య జ్ఞాపకార్థం కొడుకు కోడలు రాజ్‌కుమార్-పూజిత ఆలయ ప్రాంగణంలోని అద్దాల మేడ నిర్మాణం కోసం విరాళం అందించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ బెల్లం రాధిక రాజు తెలిపారు.



నూతన వధూవరులకు ఆశీర్వాదం

నవతెలంగాణ-పర్వతగిరి

మండల పరిధిలో పలు గ్రామాల్లో ఆదివారం వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్‌రావులు ఆశీర్వదించారు. మండల కేంద్రంలోని జేఆర్ గార్డెన్, గాయత్రి గార్డెన్‌లో, గోరుగుట్ట తండా గ్రామంలో జరిగిన వివాహ కార్యక్రమంలో, శ్రీనగర్ గ్రామంలో సొసైటీ డైరెక్టర్ శ్రీనివాసరావు ఇంట్లో జరిగిన శుభకార్యంలో పాల్గొని నూతన వధువు వరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్,కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బానోత్ భాస్కర్‌నాయక్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూసం రామచందర్, నాయకులు వాగ్యనాయక్, గరికపాటి రామారావు, సొసైటీ డైరెక్టర్ జుల్లపెల్లి గంగాధర్‌రావు, ఐనవోలు దేవస్థానం డైరెక్టర్ దారం పూర్ణచందర్, జుల్లపెల్లి సురేందర్‌రావు, కొమ్ము రమేష్ పాల్గొన్నారు.

27కిలోల ఎండు గంజాయి పట్టివేత

-స్వాధీనం చేసుకున్న పర్వతగిరి పోలీసులు

నవతెలంగాణ-పర్వతగిరి



మండల కేంద్రంలోని చింతనెక్కొండ క్రాస్ వైన్‌షాప్ వద్ద శనివారం సాయంత్రం పర్వతగిరి ఎస్సై బి ప్రవీణ్ వారి సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ చేస్తుండగా డిల్లీకి చెందిన సంజీల షేక్, రోహిత్ షేక్‌లు మూడు లగేజ్ బ్యాగులతో అనుమానాస్పదంగా కనిపించగా వారిని తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో వారి వద్ద ఉన్న బ్యాగులలో 27కిలోల ఎండు గంజాయి లభ్యమైనట్లు సీఐ రాజగోపాల్ తెలిపారు. వెంటనే దానిని సీజ్ చేసి, ఆ వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టినట్టు తెలిపారు. వీరిద్దరు సొంత అన్నా చెల్లెలు వీరు ఆంధ్ర, ఒరిస్సా బార్డర్‌కి వెళ్లి అక్కడ గంజాయి కొనుక్కొని ఇతర రాష్ట్రాల వారికి విక్రయించడానికి వెళుతుండగా మార్గమధ్యలో పట్టుకున్నట్టు తెలిపారు. నిందితులు గత ఆరు నెలలుగా కొనసాగిస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఆదివారం పర్వతగిరి సీఐ బి రాజగోపాల్ వీరిని కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు పంపినట్లు తెలిపారు.

ఆశల పల్లకిలో 'పథకాలు'



ఉమ్మడి వరంగల్ ప్రజలకు తప్పని పాట్లు
ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకత
ఎన్నికల కోడ్‌తో కాలయాపన

ఆర్జీలు బోలెడు.. ఆచరణ ఆగమాగం..

నవతెలంగాణ-వరంగల్/భూపాలపల్లి/పాలకుర్తి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, రైతు భరోసా ఇలా నాలుగు సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి అర్హుల జాబితాను జనవరి 21 నుంచి 24 వరకు గ్రామసభలు నిర్వహించి జాబితా చదివి వినిపించారు. అందులో పేర్లు లేని అర్హులైన వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని తెలపడంతో దరఖాస్తులు బారీగా వచ్చాయి. వాటన్నింటిని సంబంధిత మండలాల వారీగా తహసీల్దార్ కార్యాలయాల్లోనే కంప్యూటర్లో ఆన్లైన్ చేసి ప్రభుత్వ ఆదేశాల కోసం వేచి చూస్తున్నట్లు అధికారులు తెలుపుతున్నారు. ఇప్పటికే అన్ని పథకాలకు సంబంధించి ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఆర్జీలు బోలెడు వచ్చాయి. ఇంకా అర్హులు పథకాల కోసం మీ సేవా సెంటర్ల చుట్టు ప్రదక్షిణలు చేస్తున్నారు. ఈక్రమంలోనే కాంగ్రెస్ పాలనపై ప్రజలు కన్నెర్ర జేస్తున్నారు. ఇచ్చిన హామీలను తుంగలో తొక్కడంతో ఊరూరా ఆ పార్టీకి వ్యతిరేక గాలులు వీస్తున్నాయి. గత నెలలో వరంగల్ జిల్లా ఖానాపురంలో సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రూ.4వేల పెన్షన్ ఇవ్వాలంటూ ప్లకార్డులు పట్టుకుని వృద్ధులు, దివ్యాంగులు నిరసన తెలిపిన ఘటన కూడా చోటుచేసుకుంది. ఈ ఒక్క మండలంలోనే కాదు ఉమ్మడి వరంగల్ జిల్లావ్యాప్తంగా ఈ పరిస్థితి నెలకొంది.

వరంగల్ జిల్లాలో ఇంటి స్థలం ఉండి ఇల్లు లేని వారు మొత్తం 85344ను ఎల్-1 కింద ఎంపిక చేశారు. ఇల్లు లేక ఇంటి స్థలం లేనివారు 48,319మందిని అర్హులుగా గుర్తించారు. ఎల్-3 కింద పక్క ఇల్లు ఉన్నాయని 96,181 మందిని అనర్హులుగా గుర్తించారు. ఇందులో ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా స్థలముండి ఇల్లు లేని వారికి దరఖాస్తులను ప్రభుత్వం ప్రతి మండలం నుండి 150 మందికి జనవరి 26న ప్రొసిడింగ్ ఆర్డర్లు అందజేశారు. అలాగే పింఛన్లు ఇప్పటికే 1,23,758 పింఛన్‌దారులు ఉన్నారు. వికలాంగులకు రూ.4016, వృద్ధులకు వితంతులకు ఒంటరి మహిళలకు రూ.2016 చొప్పున లబ్ధిదారుల ఖాతాలో జమ అవుతున్నది. నూతనంగా దరఖాస్తులు చేసుకున్న పింఛను దారులకు ఇప్పటివరకు అర్హులైన వారిని ఎంపిక చేయలేదు. అలా గే జిల్లాలో 2,66,934 మంది రేషన్ కార్డుదారులు ఉన్నారు. నూతనంగా 61వేలమంది కొత్త రేషన్ కార్డుల కోసం ఇటీవల దరఖాస్తులు చేసుకున్నారు.

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని 11 మండలాల్లో 580 పెన్షన్ దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయి. ఇందులో భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో 42, భూపాలపల్లి మండలంలో 60, గణపురం మండలంలో 62, రేగొండ మండలంలో 125, మొగుళ్లపల్లి మండలంలో 32, చిట్యాల మండ లంలో 61, టేకుమట్ల మండలంలో 33, కాటారం మండలంలో 21, మలహలరావు మండలంలో 71, మహదేవ పూర్ మండలంలో 61, పలిమెల మండలంలో 6, మహాముత్తారం మండలంలో 1 చొప్పున పెన్షన్ దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. అలాగే జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 11 మండలాలు ఉండగా 123461 ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇందులో భూపా లపల్లి మున్సిపాలిటీ పరిధిలో 8921, భూపాలపల్లి మండలంలో 11636, గణపురం మండలంలో 11297, రేగొండ మండలంలో 18623, మొగుళ్లపల్లి మండలంలో 10918, చిట్యాల మండలంలో 11011,టేకుమట్ల మండల లో 7950, కాటారం మండలంలో 12240, మలహల్ రావు మండలంలో 8937, మహదేవపూర్ మండలంలో 10367, పలిమెల మండలంలో 2504, మహాముత్తారం మండలంలో 9057, చొప్పున మొత్తం123461 ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయి.

రేషన్‌కార్డుల కోసం ఎదురు చూపు !

భూపసాలపల్లి జిల్లా వ్యాప్తంగా రేషన్ కార్డుల కోసం 20186 ఆర్జీలు వచ్చాయి. ఇంకా అర్హులుంటే మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకునేందుకు వెసులు బాటు కల్పించారు. ఈక్రమంలో చాలా మంది ఆర్జీలు పెట్టుకోగా అప్‌డేట్ చేస్తున్నారు. ఇప్పటివరకు అసలు రేషన్ కార్డులేని వారు నూతనంగా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. రేషన్ కార్డులో తల్లిదండ్రుల పేర్లు ఉండి పిల్లల పేర్లు లేని వారు, పెళ్లిళ్లు చేసుకున్న మహిళలు పుట్టింట్లో తమ పేరును తొలగించుకుని అత్తారింటి కార్డుల్లో నమోదు చేసుకునే వెసులుబాటు కల్పించారు. వీటితో పాటు ఇతర ప్రాంతాల్లో ఉంటున్న వారు వారి చిరునామా మార్పు ఇలా మూడు రకాల ఆర్జీలను మీసేవ కేంద్రాల ద్వారా స్వీకరిస్తున్నారు. గ్రామసభలో పేరు వచ్చిన వారు, దరఖాస్తు చేసుకున్నవారు మళ్లీ మీ సేవ కేంద్రాల్లో ఆర్జీలు ఆర్జీలను మీసేవ కేంద్రాల ద్వారా స్వీకరిస్తున్నారు. గ్రామసభలో పేరు వచ్చిన వారు, దరఖాస్తు చేసుకున్నవారు మళ్లీ మీ సేవ కేంద్రాల్లో ఆర్జీలు పెట్టుకోవాల్సిన అవసరం లేదని తెలిపినా ఎక్కడ తమకు కార్డు రాకుండా పోతుందనే ఆందోళనతో మీసేవా కేంద్రాలకు పరుగులు పెడుతూ దరఖాస్తు చేసుకుంటున్నారు. నూతన రేషన్ కార్డుల నమోదు ప్రక్రియకు మీ సేవా కేంద్రాల ద్వారా ఆన్ లైన్ చేయుటకు అవకాశం కల్పించినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. జనగామ జిల్లా పాలకుర్తి మండలంలో గ్రామసభల ద్వారా 4224మంది రేషన్ కార్డులకు దరఖాస్తులు చేసుకోగా 3777మంది అర్హులని తేల్చి చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం 16,419మంది దరఖాస్తులు చేసుకున్నారు. 6,151మందికి ఇండ్లు నిర్మించుకోవడానికి ఇళ్ల స్థలాలు ఉన్నాయి. 1095మంది ఇంటి స్థలం లేని నిరుపేదలు ఉన్నారు. 9173మంది లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల కు అర్హులుగా ఉన్నారు. పెన్షన్ కోసం 384మంది వితంతువులు, ఒంటరి మహిళలు, వృద్ధులు, వికలాంగులు దరఖాస్తులు చేసుకున్నారు. వీరందరూ పథకాల కోసం ఎదురు చూస్తున్నారు.

ఇస్తారనే నమ్మకం ఉంది



అర్హులైన పేదలందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు ఇస్తుందనే నమ్మకం ఉంది. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి పేదలకు కేటాయించకపోవడంతో నిర్మించిన ఇండ్లు నిరుపయోగంగానే ఉన్నాయి. ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు గడుస్తుందని సంక్షేమ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని, ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన పేదలకు తప్పకుండా మంజూరు చేస్తుందని భరోసా ఉంది.

- గద్దమీది మహేందర్, ఆటోడ్రైవర్ తొర్రూర్

ఎన్నికల కోడ్ వల్లే...



ప్రభుత్వం ఏర్పాటుచేసిన గ్రామసభల్లో రేషన్ కార్డుల కోసం అర్హులైన లబ్ధిదారుల పేర్లు వచ్చాయి. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉండటంతో రేషన్ కార్డుల పంపిణీ నిలిపివేశారు. మంజూరైన రేషన్ కార్డులతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇస్తారని ఆశ ప్రభుత్వం పట్ల ఉంది.

-హలవత్ దసురు, పెద్దతండా కె

రెండు సార్లు దరఖాస్తులు చేసుకున్న



వితంతు పెన్షన్ వస్తుందంటే రెండుసార్లు దరఖాస్తు చేసుకున్న. అయినా పెన్షన్ రాలేదు. పెన్షన్ ఎప్పుడు వస్తుందని అడిగితే వస్తుందని, మంజూరు అవుతుందని చెబుతున్నారు. రెండు సంవత్సరాల నుండి పెన్షన్ కోసం ఎదురుచూస్తున్న. పెన్షన్ వస్తుందని అంటున్నారు. గతంలో పెన్షన్ ఇవ్వకుండా ఇప్పుడు ఇస్తారేమో అని నమ్మకంతో ఎదురుచూస్తున్నాం.

- తోట పూలమ్మ, శాతాపురం

రూ.4016 పింఛన్ ఇవ్వాలి



వరంగల్ జిల్లా పర్వతగిరి మండల నివాసిని, వితంతు పింఛన్ రూ. 2016 వస్తుంది. నిత్యవసర సరుకులు ధరలు పెరగడంతో ప్రభుత్వం ఇస్తున్న ఫించన్ సరిపోవట్లేదు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం రూ 4016 పింఛన్ ఇచ్చి మమ్ములను ఆదుకోవాలి.

-నూనె పోచమ్మ, పర్వతగిరి

కొత్త రేషన్ కార్డులు అందించాలి



14 ఏండ్ల నుండి రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్నాం. గత ప్రభుత్వంలో రేషన్ కార్డులు ఇస్తామని చెప్పి ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం లోనైనా కొత్త రేషన్ కార్డులు ఇస్తారని దరఖాస్తులు చేసుకున్నాం. సంవత్సరం పాటుగా రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్నాం. అధికారులు కొత్త రేషన్ కార్డు దరఖాస్తులను పరిశీలిస్తున్నామని చెప్తున్నారు. పిల్లలకు సర్టిఫికెట్ కోసం వెళ్తే రేషన్ కార్డు అడుగుతున్నారు. సంక్షేమ పథకాలు వర్తించటం లేదు. కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్నాం. కొత్త రేషన్ కార్డులు త్వరగా ఇవ్వాలి.

-మడప జ్యోతి, చెన్నారావుపేట

ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి



భర్త చనిపోయాడు. ఇద్దరు పిల్లలను కాయకష్టం చేసి చదివిపిస్తున్నాను. చెన్నారావుపేటలో రెండు గుంటల ఇంటి స్థలం ఉన్నది. గత ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ పోసిడింగ్ ఆర్డర్ ఇచ్చారు. ఎన్నికలు రావడంతో పథకం ఆగి పోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజాపాలన దరఖాస్తు చేసుకు న్నాను. అర్హుల లిస్టులో నా పేరు లేకపోవడంతో అధికారులకు తెలపడంతో మళ్లీ దరఖాస్తు చేసుకోమని చెప్పారు. మళ్లీ ఇందిరమ్మ ఇల్లు కోసం దరఖాస్తు చేసుకున్నాను. ఇందిరమ్మ ఇల్లు ఈసారైనా వస్తదని ఎదురు చూస్తున్నాను.

-యాదరాజు, లక్ష్మి చెన్నారావుపేట

దరఖాస్తు పెట్టినా రాలేదు



నేను ప్రజా పాలనా దరఖాస్తుల్లో రేషన్ కార్డు కోసం నాలుగు సార్లు దరఖాస్తులు పెట్టిన. అయినా రాలేదు. నాకు పెళ్లయి 13 సంవత్సరాలు అవుతుంది. నాకు నా భార్యకు తప్ప రేషన్ కార్డు పిల్లలకు లేదు. నా కూతురు ఇప్పుడు ఐదో తరగతి చదువుతుంది. రేషన్ కార్డు లేక కులం, ఆదాయం సర్టిఫికెట్ తీసుకుందామంటే చాలా ఇబ్బందులు అవుతుంది. మళ్లీ మీ సేవలో దరఖాస్తు పెట్టుకోవాలి అంటుండ్లు, ఏం చేయాలో అర్థం కావడం లేదు.

అడప సంపత్, కాళేశ్వరం, భూపాలపల్లి జిల్లా

నేటికి రేషన్ కార్డు మంజూరు కాలేదు



నాకు భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. ఇప్పటివరకు రేషన్ కార్డు మంజూరు కాలేదు. రేషన్ కార్డు కోసం ఇంటింటి సర్వే ప్రజా పాలన, గ్రామ సభలో దరఖాస్తు చేసుకున్న. రేషన్ కార్డు కోసం అనేక సందర్భాల్లో దరఖాస్తు చేసుకున్నం. గత 10ఏండ్లుగా ఎదురుచూస్తున్నం.

- తాటిపల్లి శ్రీనివాస్, చిట్యాల, భూపాలపల్లి జిల్లా

ఎలాంటి లబ్ధి చేకూర లేదు



ఇంటి మంజూరు కోసం గతంలో అనేక దఫాలు దరఖాస్తు చేసుకున్న. ఎలాంటి లబ్ధి చేకూరలేదు. ప్రజాపాలన, గ్రామసభలు ఇంటింటి సర్వేలోనూ దరఖాస్తు చేసుకున్నం. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఇందిరమ్మ ఇల్లు వస్తుందని ఎదురుచూస్తున్నాం. ఇటీవల గ్రామసభలో మా పేరు రాలేదు. మాకు ఇంటిని మంజూరు చేయాలి.

- ఏకు కమల ఐలయ్య, రామ్‌నగర్‌కాలనీ, చిట్యాల మండలం, భూపాలపల్లి జిల్లా

ఏండ్లుగా ఎదురు చూస్తున్నాం



మాకు ఉన్న పురిల్లులో ఉమ్మడి కుటుంబం ఉండేందుకు ఇబ్బందులు కావడంతో అద్దె ఇంట్లో ఉంటున్నాం. ఇందిరమ్మ ఇళ్ల కోసం పదేళ్లుగా ఎదురు చూస్తున్నాం.గత ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు రాలేదు.నాకు గుంట భూమి ఉంది.మొన్న అధికారులు ప్రకటించిన జాబితాలో నాపేరు వచ్చింది కానీ ఇల్లు మంజూరు ప్రొజిడింగ్ కాపీ ఇంకా ఇవ్వలేదు

-మల్లెవెన లక్ష్మయ్య, తాడిచెర్ల, భూపాలపల్లి జిల్లా

ముగిసిన గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్ష

పరీక్షకు హాజరైన విద్యార్థులు 89.97 శాతం

పలు పరీక్ష కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-వరంగల్



ప్రభుత్వ గురుకులాల్లో చదివేందుకు వివిధ తరగతుల ప్రవేశ పరీక్ష విజయవంతంగా ముగిసినదని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద తెలిపారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం పర్వతగిరి తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో నిర్వహిస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, సాధారణ గురుకులాల్లో ఐదవ తరగతి నుండి తొమ్మి దవ తరగతి వరకు నిర్వహిస్తున్న ప్రవేశ పరీక్ష కేంద్రాలను ఆదివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తనిఖీ చేశారు. పరీక్ష నిర్వహణ తీరు, విద్యార్థుల హాజరు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రశ్న పత్రాల రికార్డులను పరిశీలించారు. కేంద్రాల్లో ఏర్పాటు చేసిన మౌలిక వసతులను పరిశీలించారు. పరీక్షలు పక్క ధ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణ తీరుపై కలెక్టర్ సంతప్తి వ్యక్తం చేశారు. గురుకులాల్లో ఐదో తరగతి రెగ్యులర్ ప్రవేశాలతో పాటు 6, 7, 8, 9 తరగతుల్లో బ్యాక్‌లాగ్ సీట్ల భర్తీ కోసం జిల్లాలోని 10 పరీక్ష కేంద్రాల్లో 4200 మంది విద్యార్థులకు గాను 89.97శాతం మంది విద్యార్థులు హాజరయ్యారని పరీక్షల జిల్లా సమన్వయకర్త అపర్ణ తెలిపారు. అనంతరం పరీక్ష కేంద్రం ప్రాంగణంలో గల తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద సందర్శించి 10వ తరగతి విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులకు వసతి గృహంలో అందుతున్న సౌకర్యాలు, మెనూ ప్రకారం అందుతున్న ఆహారం తదితర వివరాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులను ప్రోత్సహిస్తూ భయం వీడితే ఏదైనా సాధించగల రని, ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకొని, నిర్దిష్ట లక్ష్యాన్ని ఎంచుకొని దానికనుగుణంగా క్రమ శిక్షణతో ఇష్టపడి చదివి పదవ తరగతిలో పదికి పది జీపీఏ సాధించాలని ఆకాంక్షించారు. కలెక్టర్ వెంట పర్వతగిరి తాసిల్దార్ వెంకటస్వామి, వైస్ ప్రిన్సిపల్ జోత్స్న తదితరులు ఉన్నారు.

నూతన దంపతులకు ఆశీర్వాదాలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రానికి చెందిన జూలపెల్లి ఉమ-కీ.శే రఘుపతిరావు కూతురు శ్రావణి- భరత్‌ల వివాహం ఆదివారం జేఆర్ఆర్ గార్డెన్‌లో దుబ్బ రాజేశ్వర్-జయలక్ష్మి కుమారుడు అనిల్-భవ్యల వివాహం గాయత్రి గార్డెన్‌లో జరిగిన పెండ్లి వేడుకలలో పర్వతగిరి మాజీ సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్‌రావు, మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు, మాజీ బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రంగు కుమార్ వీరితో పాటు సముద్రాల సాంబయ్య, చింతపట్ల పెద్ద సోమేశ్వర్ రావు, అనపర్తి ఏకాంతం బోట్ల మధు తదితరులు ఆశీ ర్వదించారు. పర్వతగిరి పీఏసీఎస్ సొసైటీ లో పనిచేసే రాహుల్ వివాహ వేడుకలకు ఇస్లావత్ తండా బిజెపి గ్రామ పార్టీ అధ్యక్షులు భూక్య భాస్కర్ నాయక్, నాయకులు పీర్యా నాయక్ పాల్గొని నూతన వధూవరులను ఆశీ ర్వదించారు.

ఈ నెల 25,26న జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ప్రక్కన ప్రతాప్ యూత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్‌నాయక్ కుమారుడు చేతన్ జ్ఞాపకార్థం జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు ఈ నెల 25,26 తేదీలలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీలకు ఎంట్రీ ఫీజు రూ.లు 600 చెల్లించాలని ప్రథమ బహుమతి జాటోత్ చేతన్ జ్ఞాపకార్థం 10వేలు, ద్వితీయ బహుమతి ప్రతాప్ యూత్ రూ.5వేలు, తృతీయ బహుమతి ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బానోత్ భాస్కర్ నాయక్ రూ.2వేలు గెలుచుకున్న జట్లకు అందజేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మరిన్ని వివరాలకు 9640868993, 9666850630 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

నేడు టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో నిరసన

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ హనుమకొండ శాఖ ఆధ్వర్యంలో నేడు (సోమవారం) హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ఎదురుగా నిరసన కార్యక్రమం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి జిల్లాలోని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సభ్యులందరూ హాజరుకావాలని టీడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు టివీ రాజుగౌడ్ విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా జర్నలిస్టులకు ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ఇండ్ల స్థలాలు వెంటనే కేటాయించాలని , హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, కొత్త అక్రిడేషన్లు వెంటనే జారీ చేయాలని, ఇతర రాష్ట్రాల మాదిరిగా జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, రాష్ట్రంలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను హరికట్టేందుకు ప్రత్యేక చట్టం తేవాలని, మహిళా జర్నలిస్టులకు రాత్రిపూట తమ కార్యాలయాల నుంచి ఇంతవరకు ప్రభుత్వమే రవాణా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
హనుమకొండ
సోమవారం ఫిబ్రవరి 24, 2025 www.navatelangana.com



బీరప్పస్వామికి 'రేవూరి' ప్రత్యేక పూజలు

విగ్రహాల ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఆత్మకూరు

పరకాల నియోజకవర్గ ప్రజలకు బీరప్ప దేవుని ఆశీస్సులు ఉండాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి కోరారు. ఆదివారం ఆత్మకూరు మండల కేంద్రంలో శ్రీ మహంకాళి, నందీశ్వర సింహ వాహన పోతురాజు, భోగన్న, నూతన విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. అనంతరం బీరప్ప స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి సహకరిస్తానని, బీరప్ప స్వామి వారి ఆశీస్సులు పరకాల నియోజకవర్గ ప్రజలపై ఉండాలని దేవున్ని కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ భీరం సునంద సుధాకర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్, జిల్లా నాయకులు మార్క రజనీకర్, కక్కేర్ల రాజు, మాజీ సొసైటీ చైర్మన్ ఏరుకొండ రవీందర్, చౌళ్లపల్లి మాజీ సర్పంచ్ కంచ రవికుమార్, స్థానిక మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు, రాష్ట్ర యువజన నాయకులు రేవూరి రణధీర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ముద్దం సాంబయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్లు పరికరాల వాసు, బరుపట్ల కిరీటి, మండల యువత అధ్యక్షులు తనుగుల సందీప్, మండల నాయకులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోలీస్ బ్యాడ్మింటన్ పోటీలకు వేలేరు ఎస్సై ఎంపిక

నవతెలంగాణ-వేలేరు



జాతీయస్థాయి మెన్స్ డబుల్స్ బ్యా ట్మెంటన్ ఛాంపియన్‌షిప్ పోటీలకు వేలేరు ఎస్ఐ ఏ సురేష్ ఎంపికయ్యారు. హైదరా బాదు లోని రాజేంద్ర నగర్ పోలీస్ అకాడమీలో జరిగిన మెన్స్ డబుల్స్ బ్యాట్మెంటన్ క్రీడా విభాగంలో వేలేర్ ఎస్సై ఏ సురేష్, కాజీపేట్ పోలీస్ కాని స్టేబుల్ వేణు అత్యున్నత ప్రతిభ కనబరచి మొదటి స్థానంలో నిలిచారు. కేరళ రాష్ట్రంలో మార్చి 11వతేదీ నుండి జరిగే జాతీయస్థాయి పోలీస్ బ్యా ట్మెంటన్ క్రీడా పోటీల్లో పాల్గొనున్నారు. ఈ సందర్భంగా మండలంలోని పలువురు క్రీడాభి మానులు, ప్రజలు ఎస్సై సురేష్ కు శుభాకాంక్షలు తెలిపారు.



ఆనందోత్సాహాలతో ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండలంలోని గోపాల్పూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఈ పాఠశాలలో 2001-2002 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు వయసు మరచిపోయి, చిన్న పిల్లల కేరింతలతో పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం కోలాహలంగా మారింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో 24ఏళ్ల క్రితం విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, తెలుగు శంకరయ్య, పిటి ఆగయ్య, శశి ప్రకాష్, సత్యనారాయణలను ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేసి పూర్వ విద్యార్థులు ఆశీస్సులు పొందారు.



చిత్రకారుడు రాజేశ్వర్‌కు రాజేష్ ఖన్నా అభినందన

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రముఖ జాతీయ చిత్రకారుడు నన్నూట రాజేశ్వర్ గంగపుత్ర హైదరాబాద్ ఆర్ట్ సొసైటీ ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో 84అఖిల భారత వార్షిక ఆర్ట్ ఎగ్జిబిషన్ అవార్డ్‌ల ప్రధానోత్సవంలో హైలీ కామండబుల్ అవార్డు అందుకున్నారు. ఆదివారం తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్‌ఖన్నా గంగపుత్ర చిత్రకారుడు నన్నూట రాజేశ్వర్ అభినందలు తెలిపారు. అనంతరం రాజేష్ ఖన్నా గంగపుత్ర మాట్లాడుచూ రాజేశ్వర్ గంగపుత్ర లాంటి చిత్రకారులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన అవకాశాలు కల్పించి గుర్తింపు ప్రోత్సాహం అందించాలన్నారు.

మహాకుంభమేళాలో పుణ్య స్నానమాచరించిన దాస్యం దంపతులు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



మహాకుంభమేళా సందర్భంగా ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ప్రయాగ్ రాజ్ వద్ద ఉన్న గంగ, యమున, సరస్వతి నదుల త్రివేణి సంగమం వద్ద మాజీ చీఫ్ విప్ బీఆర్‌ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ఆదివారం సతీసమేతంగా వెళ్లి పుణ్య స్నానమాచరించారు. అనంతర ప్రత్యేక పూజలు చేశారు.

శివరాత్రి బ్రహ్మోత్సవాలకు రావాలని 'చల్లా' ఆహ్వానం

నవతెలంగాణ-దామెర



దామెర మండలం ఊరు గొండలోని శ్రీభ వాని రామ లింగేశ్వర స్వామి దేవాలయంలో జరిగే మహాశివరాత్రి బ్ర హ్మోత్స వాలకు రావా ల్సిందిగా పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధరా ్మరెడ్డిని ఆదివారం గ్రామ మాజీ సర్పంచ్ గోగుల సత్యనారాయణరెడ్డి, కూనాటి సునీల్‌రెడ్డి, ఆలయ అర్చకులు శ్రావణ్‌శర్మ ఆయన నివాసంలో కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.

మహా శివరాత్రికి స్పెషల్ బస్సులు

భూపాలపల్లి బస్ డిపో మేనేజర్ ఇందు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని ఫిబ్రవరి 25,26,27 తేదీల్లో కాళేశ్వరం దేవ స్థానం కు మహా శివరాత్రికి హనుమకొండ, భూపాలపల్లి నుంచి ప్రత్యేకంగా బస్సులు నడిపిస్తున్నట్లు భూ పాలపల్లి డిపో మేనేజర్ ఏ ఇందు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కాళేశ్వరం ఆలయానికి వచ్చే భక్తుల రద్దీని బట్టి బస్సులు నడిపిస్తామన్నారు. ఇప్పటికే నిత్యం పదుల సంఖ్యలో హనుమకొండ నుండి కాళే శ్వరం, భూపాలపల్లి నుండి కాళేశ్వరం బస్సులు నడుస్తున్నట్లు తెలిపారు. భూపాలపల్లి బస్ స్టేషన్ ఎంక్వయిరీ నెంబర్ 7382854256 ను ప్రజలందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి డిపో మేనేజర్ కోరారు.

సమయపాలన పాటించని డీఈఐసీ సిబ్బంది..!

కొరవడిన ఉన్నతాధికారి పర్యవేక్షణ

నిర్లక్ష్య ధోరణిలో వ్యవహరిస్తున్న సిబ్బంది

రోగులకు తప్పని ఎదురుచూపులు

నవతెలంగాణ-వరంగల్

ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉన్న మానసిక రుగ్మతల గల పిల్లలకు వైద్యం అంది సాధారణ పిల్లలుగా తీర్చిదిద్దేందుకు వరంగల్ ఎంజీఎం ఆవరణంలో ఉన్న జిల్లా ఎర్లీ ఇన్ఫర్మేషన్ సెంటర్ పెద్ద దిక్కుగా ఉన్నప్పటికీ ఇందులో పనిచేసే సిబ్బంది మాత్రం సరైన సమయం పాటించడం లేదని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని జనగామ మహబూబాద్ భూపాలపల్లి, ములుగు, హనుమకొండ, వరంగల్ ఆరు జిల్లాలలోని మానసిక రుగ్మత గల పిల్లల కోసం 2018అక్టోబర్ లో నేషనల్ హెల్త్ మిషన్ కింద రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమం ప్రవేశపెట్టారు. ప్రతిరోజు ఇద్దరు డాక్టర్లు ఫార్మసిస్టు, ఏఎన్ఎంలు ప్రభుత్వ పాఠశాలల్లో అంగన్వాడి కేంద్రాలకు వెళ్లి అక్కడ ఉన్న పిల్లలను పరీక్షలు చేసి మానసికంగా రుగ్మత గల పిల్లలను వారి బాధ్యతను కొంత మేరకు సక్రమంగా నెరవేరుస్తూ ప్రతిరోజు సుమారుగా 30నుంచి 40మంది పిల్లలు డీఈఐ సి కేంద్రానికి మారుమూల ప్రాంతాల నుంచి పంపిస్తూ అంటారు. కానీ డీఈఐసీ ఇబ్బంది మాత్రం సమయానికి రాకుండా ఒకవేళ వచ్చినా మధ్యలోనే సంతకాలు పెట్టి డుమ్మాలు కొడుతున్నారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి.

ఈ కేంద్రానికి వచ్చిన పిల్లలకు వైద్య పరీక్షలు చేసేందుకు పిల్లల డాక్టర్, దంత వైద్య నిపుణులు, దంత సాంకేతిక నిపుణులు, ఫిజియోథెరపిస్ట్, స్టాఫ్ నర్స్ స్పెషల్ ఎడ్యుకేటర్, ఆడియోలజిస్ట్ ల్యాబ్ టెక్నీషియన్ సోషల్ వర్కర్ సైకాలజి స్ట్ మేనేజర్ ఆప్‌తో మెట్రిస్ట్ మొత్తం 12మంది సిబ్బంది ఉన్నారు. సిబ్బంది ఉదయం



9గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు కేంద్రంలో ఉండి పిల్లలకు వైద్య పరీక్షలు చేసే అవసరమైతే వైద్య సేవలు అందంచాల్సి ఉన్నప్పటికీ అందుబాటులో సిబ్బంది లేకపోవడంతో సుధూర ప్రాంతాల నుండి వచ్చిన మానసిక రుగ్మత గల పిల్లలతో పాటు వారి తల్లిదండ్రులు కూడా సిబ్బంది కోసం ఎదురు చూస్తున్న దుస్థితి నెలకొంది. జిల్లా ఎర్లీ ఇన్ఫర్మేషన్ సెంటర్ (డీఈఐసీ) సెంటర్లో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది మాత్రం ఒక్కొక్కరికి రాజకీయ నాయకుల అండదండలు ఉండడంతో తమను ఎవరు ఏమి చేయలేరని ఉద్దేశంతో కేంద్రానికి సమయపాలన పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. ఆలస్యంగా వస్తున్న సిబ్బందిని కనీసం క్రమశిక్షణలో పెట్టాలంటే సంబంధించిన ఉన్నతాధికారి కనీసం కన్నెత్తి చూడట్లేదనే ఆరోపణలు వినివిపిస్తున్నాయి. ఇప్పటికైనా వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి డీఈఐసీ సిబ్బంది సమయపాలన పాటించేటట్లు చూస్తారో లేదో వేచి చూడాల్సిందే..!

భయమేస్తోంది..పరీక్ష కేంద్రంలోకి వెళ్లను..

బుజ్జగించి, ధైర్యం చెప్పి పరీక్ష రాయించిన ఏసీపీ దేవేందర్‌రెడ్డి

నవతెలంగాణ-హన్మకొండ చౌరస్తా

నాకు భయం వేస్తోంది, నేను పరీక్ష రాయను అని పరీక్షా కేంద్రం వద్ద ఓ బాలుడు మారం చేయడంతో ఆ బాలుడుని పోలీసులు బుజ్జగించి ధైర్యం చెప్పి



పరీక్షా కేంద్రంలోకి పంపి పరీక్ష రాయించిన ఘటన కేయూ పోలీస్ స్టేషన్ పక్కన పలివేల్పుల సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సీ పాఠశాల పరీక్షా కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వేళితే.. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 6వ తరగతి నుండి తొమ్మిదవ తరగతుల్లో ప్రవేశాలకు ఆదివారం జరుగుతున్న అర్హత పరీక్ష నిర్వహిస్తున్న వేళ పరీక్ష రాసేందుకు తండ్రితో వచ్చిన ఓ విద్యార్థి నేను లోపలికి పోను, నాకు భయం వేస్తోందని మారం చేస్తుండటాన్ని గమనించిన బందోబస్తులో భాగంగా అక్కడకు వచ్చిన ఏసీపీ దేవేందర్‌రెడ్డి గమనించాడు. ఆ విద్యార్థిని కేయూసీ ఇన్‌స్పెక్టర్ రవికుమార్‌తో కలిసి దేవేందర్‌రెడ్డి బుజ్జగించి కేంద్రంలోకి పంపించారు. సదరు విద్యార్థిని పరీక్ష రాసేందుకు పోలీసులు చూపిన చొరవ పరీక్షా కేంద్రం వద్ద వున్న విద్యార్థుల తల్లిదండ్రుల మనస్సుల్లో పోలీసులపై గౌరవం మరింత పెరిగింది. హాట్సాప్ పోలీస్ సార్లు అని అక్కడున్న వారంతా అభినందించారు.



తైక్వాండో పోటీల్లో విద్యార్థులకు పతకాల

నవతెలంగాణ-శాయంపేట

జయశంకర్ భూపాలపల్లి జిల్ల కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన తైక్వాండో ఛాంపియన్షిప్లో మండల కేంద్రంలోని సాంఘిక సంక్షమే బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు 5బంగారు పతకాలు, 7వెండి పతాకాలు, 8కాంస్య పతకాలు సాధించి విజయ దుందుంభి మోగించారు. ధరణి, వర్షిని సాత్విక రచన విశ్వశీలు బంగారు పతకాలు సాధించగా మరో ఏడుగురు వెండి పతకాలు, 8మంది కాంస్య పతకాలు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రజని తెలిపారు. బంగారు, వెండి కాంస్య పతకాలను సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ రజని వ్యాయామ ఉపాధ్యాయులు స్రవంతి, రోహిణి, విద్యార్థులు అభినందించారు.

బీజేపీ తోత్తులుగా బీఆర్‌ఎస్ నాయకులు

ఎమ్మెల్సీ ఎన్నికల్లో మతోన్మాదులకు పరోక్ష మద్దతు

ప్రజావ్యతిరేక మూటకట్టుకున్న కేసీఆర్

సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు

నవతెలంగాణ-హన్మకొండ చౌరస్తా

రాష్ట్రంలో బీఆర్‌ఎస్ నాయకులు బీజేపీకి తొత్తులుగా మారారని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్‌రావు విమర్శించారు. ఆదివారం హనుమకొండలో పార్టీ జిల్లా సమితి సమావేశానికి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పోటీ చేయకుండా మతోన్మాదులకు సహకరిస్తున్నదని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులకు పరోక్షంగా సహకరిస్తూ వారి గెలుపుకు మద్దతునిస్తున్నారని అన్నారు. మరోవైపు ప్రజా వ్యతిరేకను నిండా మూటగట్టుకున్న బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ కాంగ్రెస్ పార్టీకి కమ్యూనిస్టులు సహకరిస్తున్నారని కమ్యూనిస్టులపై అక్కసు వెళ్లగక్కుతున్నారని అన్నారు. నిత్యం ప్రజాసమస్యలపై పోరాడే కమ్యూనిస్టుల గురించి మాట్లాడే నైతిక అర్హత కేసీఆర్‌కు లేదన్నారు. దేశంలో సిపిఐ ఆవిర్భావం జరిగి వందేళ్లు పూర్తి అవుతున్న సందర్భంగా గ్రామ గ్రామాన సిపిఐ శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని కోరారు. ఈ క్రమంలో సభ్యత్వ సేకరణ



సకాలంలో పూర్తి చేసి మార్చిలోగా గ్రామ గ్రామాన సిపిఐ శాఖా మహాసభలు ఘనంగా నిర్వహించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా శాఖ, మండల మహాసభలు పూర్తి చేసుకుని మే నెలాఖరులోగా జిల్లా పార్టీ మహాసభలు నిర్వహించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో మంచాల రమాదేవి, జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, నాయకులు కర్రె లక్ష్మణ్, ఉట్కూరి రాములు, మునిగాల బిక్షపతి, బాషబోయిన సంతోష్, జక్కు రాజు గౌడ్, బత్తిని సదానందం, కొట్టెపాక రవి, మెట్టు శ్యామ్ సుందర్ రెడ్డి, రాసమల్ల దీనా, కండె నరసయ్య, కామెర వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీలను గెలిపించాలి

2028లో బీసీ సీఎం కావడం ఖాయం

బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్‌గౌడ్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో బీసీ అభ్యర్థి సంగంరెడ్డి సుందర్‌రాజ్‌యాదవ్‌ను బీసీలంతా ఏకమై భారీ మెజార్టీతో గెలిపించాలని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్‌గౌడ్ కోరారు. ఆదివారం హన్మకొండ బాలసముద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఎన్నికల్లో పార్టీలకతీతంగా బీసీ అభ్యర్థి సంగంరెడ్డి సుందర్‌రాజ్ యాదవ్‌ను బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలంతా సంఘటితమై గెలిపిస్తే రాష్ట్ర రాజకీయాలలో రెడ్ల రాజకీయాలకు అడ్డుకట్ట వేసి, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రానికి బీసీ సీఎం కావడం ఖాయమన్నారు. నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొత్తం 26వేల ఓట్లు ఉంటే కేవలం 2000ఓట్లు మాత్రమే రెడ్డి సామాజిక వర్గానికి ఉన్నాయని, మిగతా 24వేల ఓట్లు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల ఓట్లే ఉన్నాయని తెలిపారు. ఐదు శాతం కూడా లేని రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు నలుగురు అభ్యర్థులు నిలబడితే 90శాతం బహుజనులలో బీసీలు ఇద్దరే పోటీలో ఉన్నారని అన్నారు. దీంతో బీసీల ఓటు బీసీలు వేసుకున్న 100శాతం విజయం సాధించుతారని ఆయన ఆశాభవం వ్యక్తం చేశారు. అల్ ఇండియా బీసీ జేఏసీ చైర్మన్ సాయిని నరేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 5శాతం ఉన్న రెడ్డి సామాజిక వర్గానికి అన్ని ఉపాధ్యాయ సంఘాలు గెలుపు గుర్రాల పేరుతో రెడ్లకు బి ఫామ్‌లు ఇచ్చాయని, బీసీలకు మాత్రం టికెట్లు నిరాకరించి బహుజనులను అవమానించారని, అందుకే ఈ ఎన్నికలలో నల్గొండ, వరంగల్, ఖమ్మం నియోజక వర్గంలో ఓటును ఆయుధంగా చేసుకుని రెడ్ల పాలనకు బహుజనులంతా ఏకమై వారికి చరమగీతం పాడాలంటే ప్రస్తుతం జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీల ఓటు బీసీలకే వేయాలని ఆయన పిలుపునిచ్చారు.



గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరిగౌడ్ మాట్లాడుతూ అగ్రకుల అభ్యర్థుల నోట్లను ఉపాధ్యాయ సమాజం తిరస్కరించి బీసీ అభ్యర్థులకు ఓట్లు వేయాలని, తద్వారా బీసీల రాజకీయ అధికారానికి పునాదులు పడి 2028లో తెలంగాణ రాష్ట్రంలో బీసీ రాజ్యం సిద్ధిస్తుందన్నారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య యాదవ్, మాట్లాడుతూ ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర చట్ట సభలలో 5 శాతం ఉన్న రెడ్డి సామాజిక వర్గానికి 43 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని, 17 మంది పార్లమెంట్ సభ్యులలో 10 ఎంపీలు ఉన్నారని, మళ్లీ తెలంగాణలో రెడ్డి సామాజిక వర్గానికి సంబంధించిన అభ్యర్థులను గెలిపించడం ద్వారా బీసీలు తమకు తామే రాజకీయ సమాధి చేసుకుంటారనే విషయాన్ని బీసీలు గ్రహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శిమేర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తాళ్ల సంపత్‌కుమార్, బీసీ సంరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎదునూరి రాజమౌళి, ముదురాజ్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ చందా మల్లయ్య, కుమ్మరి సంఘం హన్మకొండ జిల్లా అధ్యక్షులు కందికొండ వేణుగోపాల్, గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జనగాని శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



నేడు టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో నిరసన

నవతెలంగాణ-ధర్మసాగర్

జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ హనుమకొండ శాఖ ఆధ్వర్యంలో నేడు (సోమవారం) హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ఎదురుగా నిరసన కార్యక్రమం జరుగుతుందని ఈ కార్యక్రమానికి జిల్లాలోని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సభ్యులందరూ హాజరుకావాలని టీ డబ్ల్యూ జె ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పొలుమారి గోపాల్ విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా జర్నలిస్టులకు ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ఇండ్ల స్థలాలు వెంటనే కేటాయించాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, కొత్త అక్రిడేషన్లు వెంటనే జారీ చేయాలని, ఇతర రాష్ట్రాల మాదిరిగా జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, రాష్ట్రంలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను హరికట్టేందుకు ప్రత్యేక చట్టం తేవాలని అలాగే మహిళా జర్నలిస్టులకు రాత్రిపూట తమ కార్యాలయాల నుంచి ఇంతవరకు ప్రభుత్వమే రవాణా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఇసంపల్లి రమేష్, గజ్జెల సుమన్ తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుని కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని కొత్తగట్టు సింగారం గ్రామానికి చెందిన పెంబర్తి సంపత్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సంపత్‌తో 2005-2006లో పదవ తరగతి చదువుకున్న స్నేహితులు ఆదివారం సంపత్ కుటుంబాన్ని పరామర్శించి రూ.16వేల ఆర్థిక సాయాన్ని అందజేసి చేయూతనిచ్చారు. స్నేహితుడు సంపత్ కుటుంబానికి అండగ నిలుస్తామని భరోసా ఇచ్చారు. అందజేసిన వారిలో నాని, విజయ్, సూర్యప్రకాష్, చంద్రశేఖర్ భిక్షపతి, సందీప్, నగేష్, సుమన్, బాలకష్ణ సతీష్ ఉన్నారు.

ఆల్ ఫోర్స్ నరేందర్‌రెడ్డికి పట్టభద్రులు పట్టం కట్టాలి

కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరమల్ల రంజిత్‌రెడ్డి

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా



పదేళ్ల అధికారంలో ఉన్న బిఆర్ఎస్, బిజెపి పార్టీలు నిరుద్యోగుల విషయంలో అన్యాయం చేశారని కాంగ్రెస్ పార్టీ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరమల్ల రంజిత్‌రెడ్డి తెలిపారు.ఈ సంద ర్భంగా ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా పని చేసి, పార్టీ నిల బెట్టిన మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్‌రెడ్డి విజయానికి కృషి చేయాలని కోరారు. పట్టభద్రుల విషయంలో ప్రభుత్వం సానుకూలంగా ఉందని, త్వరలోనే వారి సమస్యలకు పరిష్కారం చూపేలా చొరవ తీసుకుంటుందన్నారు.

టీయూఎఫ్ మండల ఆర్గనైజర్‌గా 'వేముల'

నవతెలంగాణ-ఎల్కతుర్తి



తెలంగాణ ఉద్యమ కళాకారులఫోరం ఎల్కతుర్తి మండల ఆర్గనైజర్‌గా సూరారం గ్రామానికి చెందిన వేముల శ్రీనివాస్, కో ఆర్గనైజర్‌గా దామెర గ్రామానికి చెందిన బొక్కలపాటి కృష్ణంరాజు ఎంపిక య్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లా డుతూ తనకు పదవి రావడానికి సహ కరించిన హనుమకొండ జిల్లా కోఆర్డినేటర్ ప్రముఖ గాయకులు నంది అవార్డు గ్రహీత వెన్నమల్ల వెంకటేష్, గడ్డం సుధాకర్, పాలేటి రాజులకు ధన్యవాదాలు తెలిపారు. వేముల శ్రీనివాస్‌ను ఎల్కతుర్తి మండల కళాకారులు మధు చారి, జేమ్స్, సురేష్, రమేష్, రాజనర్సు, సుధాకర్, మధు, ప్రమీల, అభినందించారు.



బాధితుడికి వేలేరు పోలీసుల సాయం

నవతెలంగాణ-వేలేరు

పూరిగుడిసె దగ్ధమైన బాధితుడికి వేలేరు ఎస్సై సురేందర్ ఆదివారం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మంగళవారం మండలంలోని గుండ్లసాగర్ గ్రామానికి చెందిన టేకుల సమ్మయ్యకు చెందిన పూరిగుడిసెకరెంటు షార్ట్ సర్క్యూట్‌తో పూర్తిగా కాలిపోయింది. పై అధికారుల ఆదేశాల ప్రకారం ఎస్సై ఘటనా స్థలాన్ని పరిశీలించి బాధితుడికి నిత్యావసర వస్తువులు, రూ.2000ఆర్థిక సాయం అందజేసినట్లు ఎస్సై తెలిపారు.

ఉచిత గుండె వైద్య శిబిరానికి భారీ స్పందన

నవతెలంగాణ-మహదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో



ఆదివారం నిర్వహించిన ఉచిత గుండె వ్యాధుల నిర్ధా రణ శిబిరానికి భారీ స్పందన లభించిందని ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి అ న్నారు. లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షులు పూదరి దత్తాగౌడ్ సహకారంతో ఫార్చున్ మెడ్ కేర్ ఆసుపత్రి కరీంనగర్ వారి సౌజన్యంతో నిర్వహించామన్నారు. సుమారు 347 మందికి పరీక్షలు చేసి తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఫార్చున్ మెడ్ కేర్ ఆసుపత్రి క్యాంపు ఇంచార్జి గజవెల్లి గణేష్, ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి బల్ల శ్రావణ్, యూత్ ప్రెసిడెంట్ చింతకింది రాజు,రేగొండ ఇంచార్జి ఆకుల ప్రతాప్,నస్పూరి సంపత్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
మనుష తెలుగు దినపత్రిక
3
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
సోమవారం ఫిబ్రవరి 24, 2025

సొంతగూటికి చేరుకున్న సెగ్గం రాజేష్

పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి శ్రీధర్ బాబు



నవతెలంగాణ-మల్హర్‌రావు

కొన్నేండ్లుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన మంథని మాజీ ఎంపీటీసీ, సోమన్‌పల్లి గ్రామానికి చెందిన సిగ్గెం రాజేష్ బీఆర్ఎస్‌లో చేరిన విషయం విధితమే. కాగా ఆదివారం బీఆర్ఎస్ వీడి కాంగ్రెస్ పార్టీ సొంతగుటికి చేరాడు. ఆయనకు రాష్ట్ర శాసనసభ వ్యవహారాల శాఖ, ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

శారీ, మ్యాచింగ్ సెంటర్ ప్రారంభం



నవతెలంగాణ - ములుగు

ములుగు పట్టణ కేంద్రానికి చెందిన విజయ నూతనంగా ఏర్పాటు చేసుకున్న శారీ, మ్యాచింగ్ సెంటర్‌ను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ ఆదివారం పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయ నూతనంగా ఏర్పాటు చేసిన శారీ, మ్యాచింగ్ సెంటర్ అధిక లాభాలు పొంది ఎంతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇంచర్ల పీఏసీఎస్ చైర్మన్ చిక్కుల రాములు, యూత్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఆంగోత్ వంశి క్రిష్ణ, జిల్లా నాయకులు మదారపు రాజు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు సిట్టింగ్ జడ్జికి అప్పగించాలి

- **మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ తిరుపతయ్య**

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



నాగవెల్లి రాజలింగమూర్తి హత్య కేసు విచారణను హైకోర్టు సిట్టింగ్ జడ్జికి అప్పగించాలని మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ తిరుపతయ్య సూచించారు. ఆదివారం రాజలింగమూర్తి ఇంటికి వెళ్లి రాజలింగమూర్తి కుటుంబ సభ్యులను పరామర్శించి ఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం తిరుపతయ్య మాట్లాడుతూ... ఈ నెల 19న భూపాలపల్లి నగరంలో జరిగిన రాజలింగమూర్తి హత్య కేసు విషయంలో బీఆర్ఎస్ రాజకీయ ప్రముఖుల హస్తం ఉందనే ఆరోపణల నేపథ్యంలో వివరాలు సేకరించి, హత్య జరిగిన స్థలాన్ని పరిశీలించినట్టు తెలిపారు. రాజలింగమూర్తి భార్య బీఆర్ఎస్ నుండి భూపాలపల్లి నగర 15వ వార్డు కౌన్సిలర్‌గా ఎన్నికైనట్టు గుర్తు చేశారు. భూపాలపల్లి పట్టణంలో అనేక ప్రభుత్వ, ప్రైవేటు భూ వివాదాలు, అధికారుల అవినీతి విషయంలో ధైర్యంగా పై అధికారులకు, కోర్టులలో ఫిర్యాదు చేసేవాడని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని 2023 అక్టోబర్‌లో కోర్టులో పిటిషన్ దాఖలు చేసినట్టు చెప్పారు. కొన్ని నెలలుగా రాష్ట్ర హైకోర్టులో విచారణ జరుగుతున్నదన్నారు. కేసీఆర్, కేటీఆర్, తదితరులకు 3వసారి కోర్టు సమన్లు జారీ కాగా, తెల్లవారితే హైకోర్టులో విచారణ ఉండగా దానికి ముందు రోజే రాజలింగమూర్తి హత్యకు గురికావడం గమనార్హం అన్నారు. స్థానిక మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ప్రధాన అనుచరుడైన కొత్త హరిబాబు ఈ హత్య కేసులో కుట్ర దారుడిగా ఉన్నాడని అన్నారు. హరిబాబుకు రాజలింగమూర్తిని చంపించాల్సినంత అవసరం వ్యక్తిగతంగా లేదని, కాళేశ్వరం కేసు విచారణను ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ అధినాయకులే హరిబాబు ద్వారా రాజలింగమూర్తిని హత్య చేయించారని మృతుడి కుటుంబీకులు ఆరోపిస్తున్నట్టు చెప్పారు. రాజలింగమూర్తి హత్యకూ, కాళేశ్వరం అవినీతి కేసుకు సంబంధం ఉన్నట్టు అనుమానాలొస్తున్నాయని అన్నారు. ఈ హత్య కేసును సిట్టింగ్ హైకోర్టు న్యాయమూర్తికి అప్పగించాలని కోరారు. అలాగే మృతుడి కుటుంబ సభ్యులకు రక్షణ కల్పించాలన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బదావత్ రాజు, రాష్ట్ర సహాయ కార్యదర్శి టి. హరికృష్ణ, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి దిలీప్, సభ్యులు హనుమాన్ ప్రసాద్, కర్నాటక సమ్మయ్య, చంద్రగిరి శంకర్, తదితరులు పాల్గొన్నారు.



'విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలి'

నవతెలంగాణ-మల్హర్‌రావు/మహాముత్తారం

విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలని మహాముత్తారం మండల రెవెన్యూ అధికారి దండు శ్రీనివాస్, మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రావు అన్నారు. మహా ముత్తారం మండలంలోని దొబ్బలపాడు మోడల్ హైస్కూల్‌లో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ప్రథమ సంవత్సరం విద్యార్థులు వీడ్కోలు పలికారు. పాఠశాల ప్రిన్సిపాల్ భూక్య రవి నాయక్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా వారు హాజరై మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. అనంతరం మండల విద్యాధికారి పాశం సంజీవరెడ్డి మాట్లాడుతూ కష్టపడి చదివితే ఏదైనా సాధించొచ్చని తెలిపారు. ప్రముఖుల జీవిత చరిత్రలు అధ్యయనం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు షరీఫ్, రజిత, రిజ్వానా అర్జున్, రవీందర్, పున్నం జ్యోతిశ్వరరావు, రాజ్‌కుమార్, రమేష్, శంకర్ రమాదేవి, స్రవంతి, సునీల్, తిరుపతి, సమ్మయ్య, ఆమని రాకేష్, తేజ పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రంను ఎస్సై నరేష్ పరిశీలన

నవతెలంగాణ-మల్హర్ రావు

ఈనెల 27న నిర్వహించే పట్టభద్రులు, ఎమ్మెల్సీ టీచర్స్ ఎన్నికలకు సంబంధించిన మండలంలోని కొయ్యూరు ఎమ్మార్సీ బిల్డింగ్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని ఆదివారం కొయ్యూరు ఎస్సై వడ్లకొండ నరేష్ పరిశీలించారు. పోలింగ్ కేంద్రంలోని వసతులను గురించి కార్యాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ సమయంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా రక్షణ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-చిట్యాల

జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం చల్లగరిగ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998-1999 బ్యాచ్ 10వ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయులు రాంబ్రమ్మ చారి, సాంబయ్య, కృష్ణమూర్తి, కోటేష్, సాంబాలింగచారి, రబ్బు, బండి రాజమౌలిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిరిపెల్లి నాగరాజు, దుబాసి శ్రీధర్, కన్నీబోయిన అశోక్ సిద్దోజు మురళి, డాక్టర్ రాజు, శ్రీపతి రాజు, కొంకుల సాంబయ్య దూడపాక సరోత్తం, గొల్లపల్లి మహేష్, కంచు కుమార్, చాగర్ల రాజు, సత్యం, రఘుపతి, కుమార్, శంకర రావు, తదితరులు పాల్గొన్నారు.



కాళేశ్వరం అవినీతిపై ప్రశ్నించినందుకే

- **రాజలింగమూర్తి హత్య : కాంగ్రెస్ పార్టీ నాయకులు**

నవతెలంగాణ గణపురం

కాళేశ్వరం అవినీతి ప్రశ్నించినందుకే రాజలింగమూర్తి హత్యకు బీఆర్ఎస్ నాయకులు పాల్పడ్డారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్ ఆరోపించారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ రాష్ట్ర వైస్ చైర్మన్ దూడపాక శంకర్, ఇతర నాయకులతో కలిసి మాట్లాడారు. జిల్లా కేంద్రంలో జరిగిన నాగెల్లి రాజలింగమూర్తి హత్య బీఆర్ఎస్ కుట్రేనని అన్నారు. అందుకు భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ప్రధాన అనుచరుడు భూపాలపల్లి మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు నిందితుల జాబితాలో ఉండడం ఇందుకు నిదర్శనం అన్నారు. మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాజీ మంత్రి హరీష్‌రావు, మాజీ సీఎం కేసీఆర్ కనుసన్నలలో రాజలింగమూర్తి హత్య జరిగిందని ఆరోపించారు. హత్యా రాజకీయాలను బీఆర్ఎస్‌కు తగదన్నారు. ప్రభుత్వం పూర్తిస్థాయి విచారణ జరిపి హత్య కుట్రలో ఎంత పెద్ద నాయకులున్నా చట్ట ప్రకారం శిక్షిస్తారని అన్నారు. హత్యకు గురైన రాజలింగమూర్తి కుటుంబానికి న్యాయం చేకూరేలా కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ వైస్ చైర్మన్ దూడపాక శంకర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఓరుగంట కృష్ణ, మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణగౌడ్, మాజీ ఎంపీటీసీ దూదయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, సీనియర్ నాయకులు బోనాల రాజమౌళి, ఇమ్మడి వెంకటేశ్వర్లు, దూడపాక దుర్గయ్య, గంధం ఓదాకర్, మోటం రాజేష్, దిండు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుడి పై దాడి చేసిన అటవీశాఖ అధికారుల పై కేసు నమోదు చేయాలి

- **ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ**

నవతెలంగాణ-వెంకటాపురం



గిరిజనుడిపై దాడి చేసి గాయపర్చిన అటవీశాఖ అధికారులపై ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు చేయాలని ఆదివాసీ సంఘాలు నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధి యాకన్నగూడెం గ్రామానికి చెందిన సమ్మయ్యపై అటవీశాఖ అధికారులు దాడిచేశారు. ఆదివాసీ నాయకులు కొర్స నర్సింహా మూర్తి, ఉయిక శంకర్, పూనెం సాయి పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ సమ్మయ్య తప్పు చేస్తే చట్టప్రకారం శిక్షించాలని కానీ దాడి చేయ డం విడ్డురంగా ఉందన్నారు. ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్ ని, ఎస్సి ఎస్టీ కమిషన్‌ను కలిసి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. జిఎస్పీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం ప్రతాప్, ఏఎస్ఎస్ మండల అధ్యక్షులు కుంజ మహేష్, వాసం నారాయణ తదితరులు పాల్గొన్నారు..

మానవత్వం చాటుకున్న పోలీసులు

నవతెలంగాణ-చిట్యాల



చిట్యాల మండలకేంద్రంలోని మోడల్ స్కూల్, (వెలుగు) పాఠశాలలో ఆదివారం టీజీ సెట్ పరీక్షలు జరుగుతున్నాయి. ఈ పరీక్ష కోసం వచ్చిన ఓ విద్యా ర్థి ఒక సెంటర్‌కి బదులుగా మరొక సెంటర్ కు వెళ్లా రు. పరీక్ష సమయం ఆసన్నం కావడంతో విద్యార్థులు ఆందోళనకు గురయ్యారు. దీంతో అక్కడ ఉన్న పోలీ సులు స్పందించి మానవతా దృక్పథంతో విద్యార్థిని తీసుకొని అనుమతి ఉన్న సెంటర్‌కు వారి సొంత వాహనాలపై చేర్చారు. దీంతో చిట్యాల పోలీసుల సేవలను మండల ప్రజలు హర్షిస్తున్నారు. ఈ కార్య క్రమంలో ఏఎస్ఐ సమ్మిరెడ్డి, నాగ రాజు, రమణ తదితరులు పాల్గొన్నారు.

తాడిచెర్ల వైపు పులి మళ్లిందా ?

- **అవును హతమార్చింది టైగరేనా ?**
- **గాలింపు చర్యల్లో అటవీశాఖ అధికారులు**

నవతెలంగాణ-మల్హర్‌రావు

కాటారం, మహదేవపూర్ రేంజ్ పరిధిల్లో రెండు వారాలుగా సంచరిస్తున్న పులి రోజుకు ఓ ప్రాంతంలో ఆనవాళ్లు వదిలేస్తూ ప్రజలను భయాందోళనకు గురి చేస్తుంది. ఈ నెల 10న కాటారం మండలం నస్తూర్పల్లి అటవీ ప్రాంతానికి చేరుకున్న పెద్దపులి.. కాటారం, మహదేవపూర్ రేంజ్ పరిధిలోని పలు అటవీ ప్రాంతాలను చుట్టి వేస్తోంది. నాలుగు రోజుల క్రితం పల్గుల అటవీ ప్రాంతంలో కనిపించిన పులి.. శుక్రవారం రాత్రి కాటారం మండలంలోని వీరాపూర్ అటవీ ప్రాంతానికి వచ్చినట్లుగా అధికారులు భావిస్తున్నారు. గాలింపు చర్యల్లో భాగంగా అటవీశాఖ బృందం వీరాపూర్ అటవీ ప్రాంతం లోని ఓ కుంట వద్ద పులి నీరు తాగినట్లు పాదము ద్రలను (పగ్ మార్క్) గుర్తించారు. అక్కడి నుంచి తిరిగి నస్తూర్పల్లి అటవీ ప్రాంతం వైపు వెళ్లినట్లు ఆనవాళ్లు ఉన్నాయని వారు పేర్కొన్నారు. తాజాగా మండలంలోని కాపురం చెరువు శిఖం వద్ద అవును హతమార్చినట్లుగా ఆదివారం ఉదయం గ్రామస్తులు సమాచారం ఇచ్చారు. దీంతో అటవీశాఖ అధికారులు హుటాహుటిన పరుగులు తీశారు. అటవీ ప్రాంతానికి సమీపంలో ఉన్న కాపురం,పెద్దతూండ్ల, కిషన్‌రావుపల్లి, శాత్రజ్ పల్లి, తాడిచెర్ల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. మండలంలోని కాపురం చెరువు శిఖం, అటవీ ప్రాంతంలో మేతకు వెళ్లిన అవుపై దాడి చేసి చంపి తిన్నది పెద్దపులేనా అనే సందేహాలు అటవీశాఖ అధికారుల నుంచి వస్తున్నాయి. అసలు అవును చంపింది పులియేనా అని కొయ్యూర్ రేంజర్‌ను వివరణ కోరగా అవును తిన్నది అటవీ జంతువు మాత్రమే అని, వెటర్నరీ వైద్యులు పరిశీలించాక పులేనా.. వేరే జంతువా అనేది తెలుస్తోందన్నారు.

బీట్ అధికారులు పరిశీలించారు



ఈనెల 21న గ్రామ ఆవులతో పాటు నా ఆవు మేత కోసం అడవికి వెళ్లింది. కానీ, తిరిగి మేతకు వెళ్లిన గోవులతో నా ఆవు ఇంటికి రాలేదు. ఆవు చూడిది కావడంతో ఎక్కడైనా ఈన వచ్చని ఆచూకీ కోసం ఆదివారం తెల్లవారుజామున కాపురం చెరు వు పరిధి శీలంకుంట,శిఖం బండరాయి పక్కన చీ పురు గడ్డివద్ద వెతికాను. అక్కడ ఆవు కళేబరం కనిపించింది. మృత్యువాత పడ్డ ఆవు విలువ రూ.35వేల వరకు ఉంటుంది. ఆవు మెడ భాగాన్ని పులి పూర్తిగా తిన్నట్లు గమనించి అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చాను. తాడిచెర్ల సెక్షన్ అధికారి గొడుగు లక్ష్మన్ ఆధ్వర్యంలో బీట్ అ ధికారులు పరిశీలించారు.

- సమ్మయ్య, బాధిత రైతు

మహా శివరాత్రి మహోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

- **మంత్రి డాక్టర్ దనసరి సీతక్క**

నవతెలంగాణ - ములుగు



ఈ నెల 26 నుండి 28 వరకు మహా శివరాత్రి జాతర సందర్భంగా సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసిందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ-శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ దనసరి సీతక్క తెలిపారు. ఆదివారం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట రామప్ప రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.... అదనపు బస్సులు, పారిశుద్ధ్యం, పార్కింగ్, రోడ్డు నిర్వహణ, దేవాలయం వద్ద వసతి సౌకర్యం, తాగునీటి సరఫరా, హెల్త్ క్యాంప్ ల ఏర్పాటు, ఫైర్ ఇంజన్ సౌకర్యం, హెల్ప్ సెంటర్ ఏర్పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. సందర్శకుల సంఖ్య దృష్ట్యా పటిష్ట భద్రత వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. పార్కింగ్ ఏర్పాట్లతోపాటు చలువ పందిర్లు, చలి వేంద్రాలు పందిరిలు ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. పెద్ద ఎత్తున సందర్శకులు తరలొచ్చి మహోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడా కుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా బ్లాక్ మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మేడారంలో సందర్శకుల సందడి

- **వనదేవతలకు ప్రత్యేక మొక్కులు**

నవతెలంగాణ -తాడ్వాయి



మినీ మేడారం జాతర ముగిసినప్పటికీ ఇంకా మేడారం సందర్శకుల రద్దీ కొనసాగుతోంది. ఆదివారం సెలవుదినం కావడంతో సందర్శకులు వనదేవతల దర్శనానికి తండోపతండలుగా తరలొచ్చారు. శివ సత్తుల పూనకాలతో మేడారం సమ్మక్క సారమ్మ గద్దెల ప్రాంగణం పులకించిపోయింది. మొదట జంపన్న వాగులో పుణ్య స్నానాలు ఆచరించి కళ్యాణ కట్ట వద్ద తలనీలాలు సమర్పించి, గద్దెల వద్దకు చేరు కొని సమ్మక్క-సారలమ్మ, పగిడిద్దరాజు, గోవింద రాజు వనదేవతలకు పసుపు, కుంకుమ, చీరే, సారే, సమర్పించి ప్రత్యేక మొక్కులు చెల్లించారు. వీవీఐపీ దర్శనాలు పూజారి రానా రమేష్, ఎండోమెంట్ అధికారులతో కలిసి దగ్గరుండి చేయిస్తున్నారు. ప్రజల కు ఎలాంటి అసౌకర్యాలు కలవకుండాపూజారులు, ఎండోమెంట్ అధికారులు చర్యలు చేపట్టారు.

కలం కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలి

- **సీపీఐ(ఎం) ములుగు జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ**

నవతెలంగాణ-గోవిందరావుపేట



జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కలం కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని సీపీఐ(ఎం) ములుగు జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కలెక్టరేట్ ముట్టడికి మద్దతుగా మండల కార్యదర్శి సోమ మలారెడ్డి ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సాంబశివ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు ప్రభుత్వాల తలరాతను మార్చగల సత్తా ఉన్న పాత్రికేయులు వారి హక్కుల కోసం పోరాటం చేయాల్సిన పరిస్థితి ఏర్పడడం దురదృష్టకరమని అన్నారు. ప్రజా సమస్యలు ప్రభుత్వ వైఫల్యాలు ప్రతి, పక్ష సవాళ్లను సైతం ప్రతినిత్యం ప్రజల్లోకి తీసుకు వెళ్లే పవర్ ఉన్న కలం కార్మికులు సమస్యల పరిష్కారం కోసం సంఘటితంగా పోరాటాలు నిర్వహించాలని అన్నారు. పాత్రికేయుల రక్షణకు ప్రత్యేక చట్టాన్ని రూపొందించడంతోపాటు 60 సంవత్సరాలు దాటిన పాత్రికేయులకు పెన్షన్ సౌకర్యం కల్పిస్తూ ప్రభుత్వం పేర్కొన్నట్టు ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని అన్నారు. కాల పరిమితి దాటిన అక్రిడిటేషన్లను పొడిగించకుండా ఎప్పటికప్పుడు పునరుద్ధరించడంతోపాటు హెల్త్ కార్డు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. పాత్రికేయుల సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న ఉద్యమాలకు తాము ఎప్పుడు అండగా ఉండి మద్దతు తెలుపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తుమ్మల వెంకట్‌రెడ్డితో పాటు పలువురు పార్టీ నాయకులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

బీట్ ఆఫీసర్ రాజేష్‌పై చర్యలు తీసుకోవాలి

- **న్యాయం చేయాలని గోత్తి కోయల ఆందోళన**

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ



డబ్బుకు ఆశపడి ఆర్ఓఎఫ్ఆర్ పట్టాను ఒకరి పేరు నుండి మరొకరి పేరు మీదకి మార్చిన బీట్ ఆఫీసర్ రాజేష్‌పై అటవీశాఖ అధికారులు చర్యలు తీసుకొని అతనిని సస్పెండ్ చేయాలని రైతు సంఘం నాయకుడు వడకపురం సారయ్య గోత్తి కోయ పెద్దలు జోగయ్య, కిషోర్ డిమాండ్ చేశారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడారు. మండలంలోని చిన్నబోయినపల్లి పరిధి రాయిబందం గ్రామ శివారులో పథం పొజ్జయ్య, మడకం సమ్మయ్య, కత్తా గంగయ్యకు చెందిన నాలుగు ఎకరాల భూమిలో 25 సంవత్సరాలుగా కాస్తులో ఉన్నారని, గత ప్రభుత్వ హయాంలో(2023) పోడు భూముల సర్వే ఆఫీసర్‌గా పనిచేసిన బీట్ ఆఫీసర్ రాజేష్ పెద్ద వెంకటాపురం గ్రామానికి చెందిన కబ్బాక నీలమ్మ అనే గిరిజన మహిళ వద్ద కాసులకు కక్కుర్తి పడి వారి భూమిని ఆమెపేరు మీదకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాకు ఎక్కించారని తెలిపారు. ఇది సమంజసం కాదన్నారు. గొత్తికోయలకు ఇందిరమ్మ ఇల్లు, గిరివికాసం, విద్యుత్ సరఫరా, జాబ్‌కార్డు, రేషన్, ఆదార్ ఇతర ప్రభుత్వ ధ్రువీకరణ పత్రాలు గిరిజనుల వద్ద ఉన్నప్పటికీ అటవీశాఖ అధికారులు సర్వే పేరుతో మోసం చేశారని ఆరోపించారు. దీనిపై విచారణ చేపట్టి బాదిత రైతులకు న్యాయం చేయాలని కోరారు. గొత్తి కోయలను మోసం చేసిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్‌ను కఠినంగా శిక్షించాలని కోరారు.

కుమారస్వామి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు : మంత్రి సీతక్క

నవతెలంగాణ - ములుగు



కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు నల్లేల కుమారస్వామి మృతి పార్టీకి తీరని లోటని మంత్రి సీతక్క అన్నారు. ఆదివారం ఆయన 2వ వర్ధంతి సం దర్భంగా కుమారస్వామి చిత్ర పటం వద్ద నివాళులర్పించారు. సుదీర్ఘకాలం ములుగు ప్రజలకు సర్పంచ్‌గా, ఎంపీపీగా, జిల్లా అధ్యక్షులుగా సేవ చేశా డని ఆయన సేవలు కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో ములుగు జిల్లా సాధనలో ఆయన కీలక పాత్ర పోషించినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బాణోత్ రవిచందర్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్ మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మంత్రి సీతక్కకు ఆహ్వాన పత్రిక అందజేత

నవతెలంగాణ - ములుగు

తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ,శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్కను సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులందరూ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బాణోత్ రవిచందర్ ఆధ్వర్యంలో ఆదివారం మంత్రి క్యాంప్ కార్యాలయంలో కలిశారు. లంబాడీల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలు ములుగు జిల్లా కేంద్రంలో ఫిబ్రవరి 28న జరిగే కార్యక్రమానికి ఆహ్వాన పత్రిక అందించి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్లు పోరిక సర్వణ్ కుమార్, పోరిక జయరాం, లంబాడ సీనియర్ నాయకులు పోరిక మోహన్ లాల్, కోశాధికారులు పోరిక సునీల్ కుమార్, జరుపుల బాలు నాయక్, కార్యవర్గ సభ్యులు లావుడ్యా రమేష్, అజ్మీర తిరుమల్ సింగ్,అంగోత్ రాజు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

దోపిడీ రహిత సమాజం కోసం పాటుపడాలి

- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తుమ్మల వెంకట్ రెడ్డి**

నవతెలంగాణ-గోవిందరావుపేట



దేశంలో దోపిడీ రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడా లని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తుమ్మల వెంకటరెడ్డి అన్నారు. ఆది వారం మండలం లోని పస్రాలో ముఖ్య కార్యకర్త సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా తుమ్మల వెంకటరెడ్డి హాజరై మాట్లాడారు. 176 సంవత్సరాల క్రితం మార్క్స్ రచించిన ప్రణాళిక నేటి ప్రపంచానికి దిక్సూచిగా మారిందని పేర్కొన్నారు. దేశ ప్రపంచంలో పెట్టుబడిదారి సమాజంలో ఆర్థిక సంక్షోభం 2002 నుండి నేటి వరకు కొనసాగుతూనే ఉన్నదని అన్నారు. సోషలిస్ట్ సమాజంలో మా త్రమే దీనికి పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. నేటి పాలకులు బడ్జెట్లో సా మాజిక అంశాలకు వ్యవసాయం, ఉపాధి హామీ, స్కీం వర్కర్లకు నిధులు కేటా యింపులు తగ్గిస్తూ కార్పొరేట్ వ్యక్తులకు లాభం చేకూరేలా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పొదిలి చిట్టిబాబు తీగల ఆదిరెడ్డి, గొంది రాజేష్, గుండు లెనిన్, కొట్టెం కృష్ణారావు, జిట్టబోయిన రమేష్, సువర్ణ, కవిత, కందుల రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

వనభోజనాలకు వెళ్లిన మేడారం పూజారులు

- **మేడారం మినీ జాతర పరిసమాప్తం**

నవతెలంగాణ -తాడ్వాయి



మేడారం మినీ జాతర ఫిబ్రవరి 12న మొదలై 15న ముగిసింది. గత 19న బుధవారం తిరుగువారం పండుగ ఘనంగా నిర్వహించారు. నేడు ఆదివారం పూజారులు వన భోజనాలకు వెళ్లారు. ఉదయమే లేచి గ్రామస్తులు తలంటు స్నానాల ఆచరించి, ఇండ్లను శుభ్రపరచుకొని, సమ్మక్క- సారక్క ఆలయాలను మళ్లి శుద్ధి చేశారు. అనంతరం గ్రామంలోని ముత్యాలమ్మ, బొడ్రాయి, గ్రామ దేవ తలకు ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలో ఎలాంటి దుమ్ము, ధూళి, చీడ, పీడ లేకుండా గ్రామంలోని అందరూ క్షేమంగా ఉండాలని మొక్కలు తీర్చుకున్నారు. అనంతరం సమీపంలోని కంక వనంలోకి వెళ్లి వంటలు చేసుకుని సహపంక్తి భో జనాలు చేశారు. దీంతో మినీ మేడారం జాతర పూర్తిగా పరిసమాప్తం అయినట్లు పూజారులు భావిస్తారు.

వైద్య శిబిరం లేక సందర్శకుల ఇక్కట్లు

నవతెలంగాణ -తాడ్వాయి



మినీ మేడారం జాతరలో సందర్శకులకు వైద్య సౌకర్యాల నిమిత్తం వైద్య శిబి రాలను ఏర్పాటు చేశారు. 19న తిరుగువారం వరకు వైద్య శిబిరాలు నిర్వహిం చారు. కానీ, ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. మేడారంలో ఒక టైనా వైద్య శిబిరం లేకపోవడంతో రోగులు నానా అవస్థలు పడ్డారు. మేడారానికి సందర్శకులు నిరంతరం వస్తున్నారు. కనుక, ఆదివారం, బుధ, గురు వారాలు వైద్య శిబిరాలు ఉండాలని సందర్శకులు కోరుతున్నారు. జిల్లా వైద్యాధికారి, సం బంధిత అధికారులు స్పందించి మేడారం నిరంతరం వచ్చే భక్తుల కోసం కళ్యాణ మండపం భవనంలో ఆది, బుధ, గురు వారాలలో వైద్య శిబిరాలు నిర్వహిం చాలని కోరుతున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
జనగామ
సోమవారం ఫిబ్రవరి 24, 2025 www.navatelangana.com

నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జడ్పీటీసీ గుడి



నవతెలంగాణ-లింగాలఘనపురం

జనగామ జిల్లా కేంద్రానికి చెందిన ఆరుట్ల లోకమంతరెడ్డి కుమార్తె వివాహం నిడిగొండ గ్రామ శివారు శ్రీసత్య సాయి కన్వెన్షన్‌హాల్ నందు ఆదివారం జరిగింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగాలగంపురం మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారితో పాటుగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు కీసర దిలీప్‌రెడ్డి, సీనియర్ నాయకులు బొల్లంపల్లి నాగేందర్, భోయిని రాజు, బుసిగంపల ఆంజనేయులు, నరసింహులు, దేవరాయ రాజు, గండి సుభేష్, దామెర నవీన్ తదితరులు ఉన్నారు.

సాగునీరు అందించి పంటలను కాపాడాలి

- దేవాదుల కాలువను పరిశీలించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-పాలకుర్తి

దేవాదుల కాలువ ద్వారా సాగునీరు అందించి రైతులు సాగుచేసిన పంటలను కాపాడాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అధికారులను కోరారు. ఆదివారం మండలంలోని శాతాపురంలో గల దేవాదుల కాలువను పరిశీలించారు. కాలువలో చుక్కనీరు లేకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని రైతులు మాజీ మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దేవాదుల కాలువ ద్వారా నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని మాజీ మంత్రి దయాకర్ రావు అధికారులను కోరారు. మూడు రోజుల్లోగా రైతులకు నీరు అందించాలన్నారు. చేతికొచ్చిన పంటలు సాగునీరు లేక ఎండిపోతున్నాయని దీంతో రైతులకు ఆర్థిక నష్టం వాటిల్లుతుందని తెలిపారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని విమర్శించారు. దేవాదుల 4 ఎల్ కాలువ ద్వారా సుమారు 1000 ఎకరాలు సాగుతుందని తెలిపారు. రైతుల పంటలను కాపాడేందుకు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, పాలకుర్తి సొసైటీ వైస్ చైర్మన్ కారుబోతుల వేణు, నాయకులు బీరెల్లి రవి వర్మ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘాలకు అందని 'కమీషన్'..!

- పెండింగ్ 3 సీజన్లు... ప్రస్తుతం 4వ సీజన్
- దాదాపు రూ.10కోట్లు పెండింగ్‌లోనే!
- కమీషన్ డబ్బుల కోసం ఎదురుచూపులు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ప్రతి సంవత్సరం ఖరీఫ్, రబీ సీజన్‌లలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో మహిళా సంఘాలు ధాన్యం కొనుగోలు చేపడుతుంటారు. రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేసి పౌరసరఫరాల శాఖకు ఇచ్చినందుకు క్వింటాకు కమీషన్ రూపంలో ప్రభుత్వం డబ్బులు చెల్లిస్తుంది. వచ్చే డబ్బులతో సంఘాలు, మహిళలు బలోపేతమయ్యే అవకాశం ఉంటుంది. అదేవిధంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు కూడా కమిషన్ చెల్లిస్తారు. కాని, జనగామ జిల్లాలో మాత్రం అందుకు విరుద్ధంగా జరిగిపోతోంది. ఆయా సంఘాలకు చెల్లించే కమీషన్ 3 సీజన్లుగా నిలిచిపోయింది. ప్రస్తుతం 4వ సీజన్‌ను మినహాయిస్తే దాదాపు రూ.10కోట్లు చెల్లించాల్సి ఉండగా జాప్యం నెలకొంటోంది.

పీఏసీఎస్‌ల ఆధ్వర్యంలో 2023-24 వానకాలంలో 4,32,542.80 క్వింటాళ్ళు, 2023-24 యాసంగిలో 60,006.360 క్వింటాళ్లు, 2024-25 వానకాలం సీజన్‌లో 43,566.160 క్వింటాళ్ళ ధాన్యం కొనుగోలు చేశారు. ఐకేపీ ఆధ్వర్యంలో కూడా దాదాపు అదే స్థాయిలో ధాన్యం కొనుగోలు చేశారు. కాని, అటు పీఏసీఎస్‌లకు, ఇటు డ్వాక్రా మహిళలకు చెల్లించాల్సిన దాదాపు రూ.10కోట్లు కమీషన్ చెల్లించలేదు. పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ కార్యాలయం నుండి లభించిన సమాచారం ప్రకారం రూ.9,56,53,767.10 పెండింగ్‌లో ఉన్నాయి. మహిళా సంఘాలకు సంబంధించి 2023-24 ఖరీఫ్‌లో రూ.1,18,16,170.10, 2023-24రబీలో రూ.2,14,26,210.60, 2024-25ఖరీఫ్‌లో-రూ.1,47,92,596.80 కమీషన్ రావాల్సి ఉంది. అలాగే జిల్లాలోని 14 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ధాన్యం కొనుగోలు చేసినందుకు 2023-24 ఖరీఫ్‌లో రూ.1,40,51,694.60, 2023-24 రబీలో రూ.1,92,28,609.10, 2024-25 ఖరీఫ్‌లో 1,43,38,486 ల కమీషన్ పెండింగ్ ఉంది. మూడు సీజన్ల కమిషన్ మొత్తం రూ.9,56,53,767 నిధులను పౌరసరఫరాల సంస్థ చెల్లించాల్సి ఉంది. కాని, గన్నీ సంచుల లెక్క తేలితే కమిషన్ ఇస్తామని పౌరసరఫరాల సంస్థ అధికారులు చెబుతున్నారు. మరి గన్నీ సంచుల లెక్క తేల్చాల్సింది ఎవరనే విషయంలో స్పష్టత లేదు. దీంతో కమీషన్ డబ్బుల కోసం జిల్లా వ్యాప్తంగా ఐకేపీ పరిధి మహిళా సంఘాల సభ్యులు ఎదురుచూస్తున్నారు.

గన్నీ సంచుల లెక్క తేలితే కమీషన్ చెల్లిస్తాం



ఐకేపీ ఆధ్వర్యంలోని మహిళా సంఘాలకు, సహకార శాఖ పర్యవేక్షణలో ఉండే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు 2023-24 ఖరీఫ్, 2023-24 రబీ, 2023-24 ఖరీఫ్ సీజన్లకు సంబంధించి ధాన్యం కొనుగోలు చేసినందుకు చెల్లించే కమిషన్ పెండింగ్‌లో ఉన్న మాట వాస్తవమే. ఆయా సంఘాలతో గన్నీ సంచుల లెక్క తేలితే కానీ కమిషన్ ఇవ్వలేం.

-పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ హథీరామ్‌నాయక్



రూ.లక్ష 25 వేల ఎల్‌వోసీ అందజేత

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లా కేంద్రం 15వ వార్డులోని నిరుపేద కుటుంబానికి చెందిన రాచమల్ల మహేందర్ దురదృష్టవశాత్తు కుడి కాలు తీసివేయగా కృత్రిమ కాలు ఏర్పాటుకు పెద్ద మొత్తంలో డబ్బులు అవసరం కాగా స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ వెంటనే బీసీ సంక్షేమ, రవాణ శాఖామంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి ఎల్‌వోసీని మంజూరు చేయించి ఆదివారం మహేందర్‌కు అందజేశారు. ఈకార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షుడు మహేందర్,15వవార్డు అధ్యక్షుడు గిరి, వార్డు మహిళా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జక్కుల వేణు, జనగామ జిల్లా వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సమ్మయ్య, బీ14వార్డు అధ్యక్షుడు అజాం, మార్గం రవి, జయా మల్లేష్, పాషా, ఓబీసీ సెల్ వెంకట్, రాజిరెడ్డి, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం బాధిత కుటుంబసభ్యులు మాట్లాడుతూ మంజూరు చేయించిన మంత్రి పొన్నం ప్రభాకర్, నాగపురి కిరణ్‌లకు ధన్యవాదాలు తెలిపారు.

పూర్వ విద్యార్థుల అ'పూర్వ' కలయిక

- 19 ఏళ్ల తర్వాత కలుసుకున్న విద్యార్థులు



నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండల కేంద్రంలోని శ్రీనివాస గార్డెన్స్‌లో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. బచ్చన్నపేట జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలకు చెందిన 2005-06 పదవ తరగతి విద్యార్థులంతా ఒక్కచోట చేరారు. బడిలో తాము చదువుకున్న జ్ఞాపకాలను పంచుకున్నారు. ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ జీవితంలో వచ్చే కష్టాలను నిచ్చెనలుగా మార్చుకొని ఎదగాలని సూచించారు. ప్రస్తుతం మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో పిల్లల పెంపకం పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనం అనేది కేవలం వేడుకగా ఉండొద్దని, తోటి విద్యార్థులకు, చదువుకున్న బడికి తోచినంత సాయం చేసేలా ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు డీవీఎల్ఎస్ మూర్తి, మురళీ, రాజేందర్, హిమబిందు, పి.చంద్రశేఖర్ రావు, బి.ఆంజనేయులు, పృథ్వీరాజ్, బాలకిషన్, సురేశ్‌బాబు, వెంకటేశ్వర్లు, విద్యార్థులు శ్రీకాంత్‌రెడ్డి, కవిత, రమేశ్‌రెడ్డి, షరీఫ్, జి.నాగరాజు, డి.నాగరాజు, సురేశ్, చంద్రశేఖర్, రమాతారలు పాల్గొన్నారు.

పేదింటి వివాహానికి జంగిటి విద్యానాథ్ చేయూత

- రూ.10 వేల ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-బచ్చన్నపేట



బచ్చన్నపేట మండల కేంద్రంలో అమ్మ నాన్న లేని నిరుపేద ఆడబిడ్డ పెళ్లికి పెద్దదిక్కుగా, అన్నగా సామాజికవేత్త, కాంగ్రెస్ పార్టీ నాయకుడు జంగిటి విద్యానాథ్ అండగా నిలిచారు. బచ్చన్నపేట మండల కేంద్రంలో అలువాల మధు, కరుణలు కొన్ని సంవత్సరాల క్రితం మృతి చెందగా తల్లిదండ్రులు లేని ఆడబిడ్డ వివాహానికి సాయం కావాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు సామాజికవేత్త కాంగ్రెస్ పార్టీ నాయకుడు జంగిటి విద్యనాథ్‌ను కోరగా వెంటనే చలించి, తన వంతు సాయంగా రూ.పదివేలు ఆడబిడ్డ వివాహానికి కానుకగా అందించారు. అడిగిన వెంటనే ఆర్థికసాయం అందించిన జంగిటి విద్యానాథ్‌కు పలువురు నాయకులు, ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అలువాల ఎల్లయ్య, పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మాచారి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పైసా రాజశేఖర్, అలువాల నర్సింగరావు, దాచేపల్లి రాజయ్య, గుర్రపు బాలరాజు, కూరాకుల రవి, కురాకుల సుభాష్, దేవరకొండ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

కట్టమైసమ్మ గుడిని ధ్వంసం చేసిన దుండగుల పై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం లోని సిరిపురం గ్రామంలో శనివాం కట్ట మైసమ్మ గుడిని దుండగులు ధ్వంసం చేయడం జరిగిందని తెలుసుకొని మండల పార్టీ అధ్యక్షుడు కొండబోయిన సంపత్‌యాదవ్ ఆధ్వర్యంలో కట్ట మైసమ్మ గుడిని ఆదివారం సందర్శించారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు సోమిడి వెంకట్ రెడ్డి, ఓబీసీ రాష్ట్ర నాయకులు సతీష్ మాట్లాడుతూ కట్ట మైసమ్మ గుడిని ధ్వంసం చేసిన దుండగులను ఖబర్దార్ అని హెచ్చరిస్తూ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లింగలఘనపురం ఎస్సైని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు కెమిడి నాగరాజు, ఎదునూరి నాగరాజు, కళ్ళే గణేష్, నకీర్త నాగరాజు, జుట్టు యాకుబ్, నగేష్, బర్ల కృష్ణ, బర్ల గిరిబాబు, బేజిగం రాజేశ్వర్, రామకృష్ణారెడ్డి, సాయికుమార్, పల్లపు కార్తీక్ పాల్గొన్నారు.



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాండురంగం పాత్ర అమోఘమైనది

- సీపీఐ(ఎం), సీపీఐ కార్యదర్శులు మోకు కనకారెడ్డి, సీహెచ్.రాజారెడ్డి

నవతెలంగాణ-జనగామ

వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అమరజీవి పొట్టబత్తిని పాండురంగం పోరాట చరిత్ర అమోఘమైనదని జనగామ జిల్లా సీపీఐ కార్యదర్శి సీహెచ్.రాజారెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డిలు అన్నారు. ఆదివారం పొట్టబత్తిని పాండురంగం 27వ వర్ధంతి శ్రీనివాసకాలనీలోని ఆయన కుమారుడు పోట్టబత్తిని భాస్కర్ ఇంటిలో నిర్వహించారు. .ఈకార్యక్రమానికి హాజరైన సీహెచ్ రాజారెడ్డి, కనకారెడ్డిలు పాండురంగం చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా విప్లవ జోహార్లు అర్పించారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం జనగామ ప్రాంతంలో ప్రారంభమైన వీరోచితమైన సాయుధ రైతాంగ పోరాటం మహోజ్వలమైనదని అభివర్ణించారు. ఈప్రాంతంలో భూస్వాములు, దొరల నైజాం రజాకారుమూకలకు వ్యతిరేకంగా నాటి పోరాట నాయకులైన ఏసీరెడ్డి నరసింహారెడ్డి, గబ్బెట గోపాలరెడ్డి, కొత్త ముకుందరెడ్డి, నల్ల నరసింహులు, దండబోయిన నరహరి, సర్వారెడ్డి, మాచర్ల యాదగిరి ఇలాంటి యోధులతో వెల్దండ గ్రామ కేంద్రంగా పోట్టబత్తిని పాండురంగం సాయుధ పోరాటంలో పాల్గొని పనిచేశారని తెలిపారు. దళ నాయకులు కమ్యూనిస్టు కార్యకర్తలకు వారి ఇల్లే కేంద్రంగా ఉండేదన్నారు. ఉద్యమ కాలంలో, ఉద్యమ అనంతర కాలంలో అనేకమంది కమ్యూనిస్టు కార్యకర్తలకు నాయకులకు ఆతిథ్యం అందించే ఇల్లుగా వారి కుటుంబం ఉండేదన్నారు. పేదరికంలో ఉన్న కష్టాలు కడగండ్లు ఎన్ని ఎదురైనా ఎర్రజెండా భుజాన వేసుకుని గ్రామ గ్రామాన పోరాటాన్ని ముందుకు



తీసుకుపోవడంలో చేర్యాల తాలూకాలో కీలకపాత్ర పోషించాడన్నారు. ఆదర్శాలకు కట్టుబడి కడవరకు కమ్యూనిస్టుగా జీవించిన గొప్ప ధన్యజీవి పాండురంగారావు అని గుర్తు చేశారు. నేడు దేశంలో "బిజెపి పరిపాలనలో మతోన్మాదం పెచ్చరిల్లిపోతుందని, నిరుద్యోగం, దరిద్రం పెరిగి ప్రజలు అవస్థల పాలవుతున్నారని తెలిపారు. ప్రజల యొక్క దృష్టిని మరల్చడం కోసం బిజెపి కుయుక్తులు పన్నుతూ మతం పేరుతో రాజకీయాలు చేస్తూ ప్రజల మధ్య చీలికలకు కుట్రలు చేసి పబ్బం కడుపుకుంటుందని దుయ్యబట్టారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా యువతను, మేధావులను, కార్మికులను, మధ్యతరగతి వారిని పీడనకు దోపిడీకి గురవుతున్న అన్ని వర్గాల తరగతులను సమీకరించడమే వారికి ఇచ్చే నిజమైన ఘనమైన నివాళి అని వారన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ, సీపీఐ(ఎం) నాయకులు చింతకింది అరుణ, గుండె కనకయ్య, రిటైర్డ్ ఉపాధ్యాయులు లగిశెట్టి ప్రభాకర్, పోట్టబత్తిని లక్ష్మయ్య, తాళ్లపల్లి లక్ష్మణ్, పోటబత్తిని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

అద్దె భవనంతో అవస్థలు ఎన్నో..!

- ఐసీడీఎస్ కార్యాలయాన్ని ఎంపీడీవో కార్యాలయంలోకి మార్చాలి

నవతెలంగాణ-కొడకండ్ల

మండల కేంద్రంలోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఏళ్ల తరబడి నుండి ఇరుకైన గదులు, చాలీచాలని వెలుతురు నడుమ అద్దె భవనంలో అధికారులు కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. ఇరుకైన అద్దె భవనంలో విధులు నిర్వహించడం చాలా కష్టంగా మారిందని, ప్రాజెక్టుకు సంబంధించిన వస్తు సామాగ్రితో పాటు అంగన్‌వాడీ కేంద్రాలకు ఇవ్వాల్సిన పరికరాలు భద్రపరచుకోవడం ఇబ్బందిగా మారిందని అధికారుల ద్వారా విమర్శలు వెల్లువిరుస్తున్నాయి. అంగన్‌వాడీ కార్యకర్తలు ఆయాలతో ప్రాజెక్టు సమావేశాలు ఏర్పాటు చేయాలంటే అద్దె భవన కార్యాలయం ఆవరణలో స్థలం లేక పోవడంతో మార్కెట్ కోసం ఏర్పడిన



అంగడి స్థలంలో సమావేశాలు నిర్వహించుకునే వైనం నెలకొంది. ప్రాజెక్టు సమావేశాల సమయంలో అంగన్‌వాడీ వర్కర్లకు, ఆయాలకు తాగునీటి సౌకర్యం, మూత్రశాల లేక ఇబ్బందులు పడుతున్నామని ఆయాలు, వర్కర్లు గుసగు సలాడుకుంటున్నారు. మండల పరిషత్‌కు నూతన భవనం ఏర్పాటు చేసిన నాటి నుండి పాత ఎంపీడీవో కార్యాలయం ఖాళీ ఏర్పడడంతో విశాలమైన ప్రదేశం, ఐసీడీఎస్ ప్రాజెక్టుకు అవసరమైన గదులు ఉన్నందున ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయాన్ని ఎంపీడీవో కార్యాలయంలోకి మార్చడం వల్ల ప్రాజెక్టు సమావేశాలకు ఇబ్బందిగా లేకుండా ఉంటుందని, ప్రాజెక్టు పరిధిలోని అంగన్ వాడీ కార్యకర్తలు, ఆయాలు ప్రాజెక్టు సిబ్బంది ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారనే విమర్శలు కోకొల్లలుగా ఉన్నాయి.

- **జిల్లా అధికారులు స్పందించాలి**

అద్దె భవనంలో ఉన్న ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్‌తో పాటు జిల్లా ప్రాజెక్టు అధికారులు స్పందించి అద్దె భవనంలో ఉన్న అంగన్‌వాడీ ప్రాజెక్టు కార్యాలయాన్ని ఎంపీడీవో కార్యాలయానికి మార్చాలని విమర్శలు వెల్లి వెత్తుతున్నాయి.

మాజీ డీఈవో రాముపై క్రమశిక్షణా చర్యలు

- ఇంక్రిమెంట్ నిలుపుదల చేస్తూ ఉత్తర్వులు జారీ

నవతెలంగాణ-జనగామకలెక్టరేట్

జనగాం జిల్లా మాజీ విద్యాశాఖాధికారి కె.రాముకు రావాల్సిన ఒక ఇంక్రిమెంట్ నిలుపుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం క్రమశిక్షణ చర్యలు తీసుకుందని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఇప్ప రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి, వి.దివాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు బి.చొక్కయ్యలు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. లింగాలఘణపురం మండలం నెల్లుట్ల ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల హాజరు రిజిష్టర్‌లో, ఉపాధ్యాయుని సర్వీస్ రిజిష్టర్‌లో టాంపరింగ్ జరిగిందని డీటీఎఫ్ జనగామ జిల్లా శాఖ ఫిర్యాదు చేయగా నిజమేనని విచారణలో బయటపడిందని పేర్కొన్నారు. టాంపరింగ్ చేసిన ఉపాధ్యాయునిపై, అనుమతించిన ప్రధానోపాధ్యాయురాలిపై చర్యలు తీసుకోకపోవడమే కాకుండా మండల విద్యాశాఖాధికారికి అనుకూలంగా విచారణ నివేదికను తారుమారు చేసి ఆర్‌జేడీకి తప్పుడు నివేదిక సమర్పించినందున కె.రాముపై రాష్ట్ర కమిటీపై అధికారులకు ఫిర్యాదు చేసిందని, ఫలితంగా ప్రభుత్వం విచారణ జరిపి తప్పుచేసిన మాజీ జిల్లా విద్యా శాఖాధికారి కె.రాముకు రావాల్సిన ఒక ఇంక్రిమెంట్ నిలుపుదల చేస్తూ క్రమశిక్షణా చర్యలు తీసుకుంటూ ఉత్తర్వులు జారీచేసిందని తెలిపారు. చాలా కాలంగా డీటీఎఫ్ చేసిన పోరాటం ఫలితంగా అవినీతి, ఆరోపణలు ఎదుర్కొంటున్న జిల్లా విద్యాశాఖాధికారి కె.రాము ఈమధ్యనే జగిత్యాల జిల్లాకు విద్యా శాఖాధికారిగా బదిలీపై వెళ్ళినారన్నారు. విద్యా రంగంలో జరిగే అవినీతి, అక్రమాలను అడ్డుకొని, తప్పుచేసిన వారిపై చర్యలు తీసుకునే వరకు డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాజీలేని పోరాటం చేస్తుందన్నారు.

గురుకులాల ప్రవేశ పరీక్ష ప్రశాంతం.



నవతెలంగాణ-జనగామ

సాంఘిక సంక్షేమ గురుకులాలలో విద్యార్థులు చేరేందుకు జిల్లాలో నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా, సజావుగా ముగిసింది. ఈపరీక్ష నిర్వహణను ఆదివారం జిల్లా కలెక్టర్ రిజ్వానా భాష షేక్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గురుకులాలలో ప్రవేశం కొరకు 6,7,8,9 తరగతులలో విద్యార్థుల ఎంపిక కొరకు 9 కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. గురుకులాలలో చేరేందుకు 1865 మంది దరఖాస్తు చేసుకోగా అందులో 14 మంది దరఖాస్తులు రిజెక్ట్ అయినట్లు, 51మంది విద్యార్థులు గైర్హాజరైయినట్లు పేర్కొన్నారు. విద్యార్థుల ప్రవేశాల కొరకు జనగామ జిల్లాలో 9 కేంద్రాలు ఏర్పాటు చేయగా జనగామ మున్సిపల్ పరిధిలో 3, బచ్చన్నపేట మండలంలో 2, కరుణపురంలో 2 కేంద్రాలు ఏర్పాటు చేశారు. కొడకండ్లలో 1, జఫర్‌గడ్ లో 1 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈగురుకులాలో చేరేందుకు ప్రవేశ పరీక్షలకు 1800 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 97శాతం హాజరు నమోదైనట్లు వివరించారు.

ప్రశ్నించే గొంతుక నర్సిరెడ్డిని గెలిపించండి

- సీపీఐ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే రాజారెడ్డి

నవతెలంగాణ-జనగామ

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో, నిస్వార్థ నాయకుడు, ప్రజాస్వామిక వాది, ప్రశ్నించే గొంతుక, అలుగుబెల్లి నర్సిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు ద్వారా గెలిపించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సీహెచ్. రాజారెడ్డి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27న ఖమ్మం, వరంగల్, నల్లగొండ, శాసనమండలి ఉపాధ్యాయ నియోజకవర్గానికి జరుగుతున్న ఎన్నికల్లో, ప్రజాస్వామిక వాది, నిస్వార్థ సేవ సహృదయుడు, ఉపాధ్యాయ ఉద్యోగ సమస్యలపై శాసనమండలిలో గలమెత్తి గర్జించి సమస్యల సాధనలో ముందుభాగాన నిలిచిన అలుగుబెల్లి నర్సిరెడ్డిని ఉపాధ్యాయ మిత్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఉపాధ్యాయ, ఉద్యోగ సమస్యలతో పాటు, పీడిత ప్రజల సమస్యల కోసం వారికి అండగా నిలిచి, వారి ఉద్యమాలకు మద్దతు ఇచ్చినటువంటి మహానాయకుడు నర్సిరెడ్డి అన్నారు. నర్సిరెడ్డి ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా తను ఎన్నుకున్న ఉపాధ్యాయ, ఉద్యోగ మిత్రుల సమస్యలపై నిరంతరం పోరాటాలు జరిపిన చరిత్ర నర్సిరెడ్డిది అని చెప్పారు. తనకు వచ్చే గౌరవ వేతనాన్ని కూడా పేద ప్రజల కోసం అనేక రకాలుగా సహకరించిన నిస్వార్థ ప్రజా నాయకుడిగా, ముందు వరుసలో నిలిచే ప్రజా నాయకుడన్నారు. ప్రజా పోరాటాల గడ్డయినా మన జనగామ జిల్లాలోని ఉపాధ్యాయ సోదర సోదరీమణులు నర్సిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించడం ప్రథమ కర్తవ్యంగా భావిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

టీచర్స్ ఎమ్మెల్సీగా సుందర్‌రాజ్‌ను గెలిపించండి

- సామాజిక, సాహితీవేత్త దొనికెన కుమారస్వామి

నవతెలంగాణ-తొర్రూర్

వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా స్వతంత్ర్య అభ్యర్థి సుందర్ రాజ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సామాజికవేత్త, సాహితీవేత్త దొనికెన కుమారస్వామి పిలుపునిచ్చారు. సుందర్ రాజ్‌కు మద్దతుగా తొర్రూరు పరిధిలోని ఓటర్లను కలుస్తూ కుమారస్వామి ఆదివారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా దొనికెన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో సుందర్ రాజు తన వంతుగా విశేష కృషి చేయడమే కాకుండా ఎంతో మందిని ముందుండి నడిపించిన నాయకుడన్నారు. . సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంతో పోరాడటానికి అన్ని విధాలా అవకాశాలు, అర్హతలున్నా సుందర్ రాజును గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

25న మహాచండీ యాగం..

నవతెలంగాణ-బచ్చన్నపేట

ఈ నెల 25న నిర్వంహిచే మహచండీ యాగంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వహకులు ఎద్దు ప్రభాకర్ తెలిపారు. బచ్చన్నపేట మండల కేంద్రం శివారు గ్రామమైన ఎద్దుగుడెం(రాంనగర్) శ్రీరామలింగేశ్వర సహిత సీతారామాంజనేయ స్వామి దేవాలయం సప్తమ వార్షికోత్సవం సందర్భంగా 111 హోమ గుండాలతొ కూడిన మహచండీ యాగంను వైదిక నిర్వహకులు కొడకండ్ల రాధాకృష్ణశర్మ, గ్రామపురోహితుల అర్చపల్లి శ్రీకృష్ణశర్మ నిర్వహిస్తారని తెలిపారు. ఈనెల 25న భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని మహ చండీయాగం విజయవంతం చేయాలని కోరారు. యగ్ణంలో పాల్గొనే దంపతులు శ్రీరామలింగేశ్వర సహిత సితారామాంజనేయ స్వామి దేవాలయం కమిటీ వారిని సంప్రదించాలని కోరారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-లింగాలగణపురం



మండలంలోని నెల్లుట్ల గ్రామంలో గణేష్ టౌన్‌షిప్‌లో ఎమ్మెల్సీ ఓటు అలుగుబెల్లి నర్సిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తూటి దేవదానం, బొట్ల శేఖర్‌లు కోరుతూ ఆదివారం ఉపాధ్యాయులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఐఎన్‌టీయూసీ నేతలు

నవతెలంగాణ-లింగాలఘనపురం



ఐఎన్‌టీయూసీ 327 జిల్లా రీజనల్ సెక్రటరీ చెట్టి పల్లి నరేందర్ రెడ్డి కుమారుడు వివాహం మహబూబ్‌నగర్‌లో జరిగిన సందర్భంగా ఆదివారం ఐఎన్‌టీయూసీ 327 రాష్ట్ర సెక్రెటరీ జనరల్ శ్రీధర్, రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం ఐలేష్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరితోపాటు కార్మికులందరూ పాల్గొన్నారు.



నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీ

నవతెలంగాణ-లింగాలఘనపురం

నిడిగొండ వద్ద సత్యసాయి కన్వెన్షన్ హాల్ నందు జనగామ జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆరుట్ల లోకమంతరెడ్డి కూతురి వివాహ మహోత్సవానికి భువనగిరి పార్లమెంట్ సభ్యులు "చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆదివారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఎంపీ వెంట జనగామ జిల్లా కాంగ్రెస్ నాయకులు, లింగాల గణపురం కాంటెస్టెడ్ జడ్పీటీసీ పోరెడ్డి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా గురుకులాల ప్రవేశ పరీక్ష

ఏడుగురు విద్యార్థుల గైర్హాజర్

నవతెలంగాణ-పాలకుర్తి

గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలకు ఆదివారం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగిందని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సందరాజా స్వరూప తెలిపారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ స్వరూప మాట్లాడుతూ పాలకుర్తి సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో 433 మంది విద్యార్థిని, విద్యార్థులు ప్రవేశ పరీక్ష రాయాల్సి ఉండగా 426 మంది విద్యార్థినివిద్యార్థులు మాత్రమే పరీక్షకు హాజరయ్యారని, 7 గురు విద్యార్థిని, విద్యార్థులు గైర్హాజరయ్యారని తెలిపారు. ఐదవ తరగతి ప్రవేశాల కోసం 155 మంది విద్యార్థినివిద్యార్థు లకు 100 శాతంహాజరయ్యారని తెలిపారు. గురుకులాల్లో 6 నుండి 9వ తరగతి బ్యాక్‌లాగ్ ఖాళీల భర్తీలో ఆరవ తరగతిలో 75 మంది విద్యార్థిని, విద్యార్థులకు 72 మంది ప్రవేశ పరీక్ష రాశారని, ముగ్గురు గైరాజరయ్యారని తెలిపారు. ఏడవ తరగతిలో 74 మందికి ఇద్దరు గైరాజరయ్యారని, 8వ తరగతిలో 75 మందికి ఒక్కరు, 9వ తరగతిలో 54 మందికి ఒక్కరు గైరాజరయ్యారని తెలిపారు.

సిల్వర్ మెడల్ సాధించిన అంజయ్యకు డీజీపీ అభినందనలు

నవతెలంగాణ-మహబూబాబాద్



ఆలిండియా సిల్వర్ మెడల్ పొందిన అంజయ్యను తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ రెడ్డి అభినందించారు. రెండు నెలల పాటు ఇంటిగ్రేటర్ ఇంటెలిజెన్స్ ట్రేనింగ్ అకాడమీలో ఎస్పీ రామ కృష్ణ ఇంటలిజెన్స్ సెక్యూటీ వింగ్ ఆధ్వర్యంలో ట్రేనింగ్ తీసుకుని ఈనెల ఫిబ్రవరి 10నుండి15వ తేదీ వరకు ఝార్ఖండ్ రాష్ట్రం రాంచీలో జరిగిన 68వ ఆలిండియా పోలీస్ డ్యూటీ మీట్‌లో ఆంటీ సబటేజ్ చెక్ రూమ్ సర్చ్ విభాగం వీవీఐవీ, వీఐపీ నివాసం ఉండే రూంను ఎలాంటి హానికర వస్తువులు లేకుండా చూసుకునే విధానంలో తెలంగాణ తరుపున పాల్గొన్న అంజయ్యకు సిల్వర్ మెడల్ సాధించారు.

వధూవరులను ఆశీర్వదించిన ఝాన్సీరెడ్డి

నవతెలంగాణ-పెద్దవంగర:



మండలంలోని బొమ్మకల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బీసు సారయ్య-స్వరూప దంపతుల కుమారుడు సందీప్-అర్చనల వివాహ వేడుకలు మండల కేంద్రంలోని సాయిగార్డెన్ లో ఆదివారం ఘనంగా జరిగాయి. ఈవేడుకలకు కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆమె వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, ప్రధాన కార్యదర్శి పాడిశెట్టి సైదులుగౌడ్, ఉపాధ్యక్షుడు రంగు మురళిగౌడ్, సీనియర్ నాయకులు ముత్తినేని శ్రీనివాస్, దుంపల కుమారస్వామి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బానోత్ సీతారాంనాయక్, పట్టణ అధ్యక్షుడు అనపురం శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు బీసు హరికృష్ణ, గ్రామ పార్టీ అధ్యక్షుడు గద్దల ఉప్పలయ్య, నాయకులు దంతాలపల్లి రవి, కొడకంటి యాకయ్య, దంతాలపల్లి ఉపేందర్, పాడిశెట్టి మల్లయ్య, పాడిశెట్టి రమేష్, యాకయ్య తదితరులు ఉన్నారు.

దివ్యాంగులకు పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలను కల్పించాలి

నవతెలంగాణ-మహబూబాబాద్



ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాల్లో దివ్యాంగులకు సరైన సౌకర్యాలు కల్పించాలని ఎస్సీ, ఎస్టీ, ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి ప్రభాకర్ కోరారు. ఆదివారం ఎస్సీ, ఎస్టీ, ఉపాధ్యాయ సంఘం జిల్లా కార్యాలయం మహబూబాబాద్ యందు, సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా బాధ్యులు ధరావత్ భద్రునాయక్ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్యఅతిథిగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి ప్రభాకర్ విచ్చేసి మాట్లాడుతూ ఈనెల 27న జరిగే ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల యందు, పోలింగ్ కేంద్రాలలో దివ్యాంగుల కోసం సరైన సౌకర్యాలు కల్పించాలని, ఎన్నికల సంఘాన్ని కోరుతున్నామన్నారు. పోలింగ్ కేంద్రాలలో దివ్యాంగులకు సహాయపడడానికి ఆశ వర్కర్లు ఉన్నప్పటికీ, పురుష దివ్యాంగులు వచ్చినప్పుడు, వారిని వీల్ చైర్ నుండి లేపడానికి మహిళా ఆశా వర్కర్లకు ఇబ్బందిగా ఉంటుందని, పురుష దివ్యాంగులకు సహాయం అందించే విధంగా పురుష సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. మహిళ సిబ్బంది ఉండడం వలన పురుష దివ్యాంగులకు ఆత్మగౌరం దెబ్బ తినే విధంగా ఉందని, పోలింగ్ కంపార్ట్‌మెంట్ యందు వారు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలింగ్ కంపార్ట్‌మెంట్ వరకు వీల్ చైర్ అనుమతించాలని, బధిర, కంటి చూపు లేని వారికి, శారీరక వైకల్యం ఉన్న దివ్యాంగులకు ఓటు వినియోగంలో ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈసమావేశంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా నాయకులు డి.మహేందర్, కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- మండల కమిటీ సమావేశంలో కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య

నవతెలంగాణ-గార్ల:

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య డిమాండ్ చేశారు. స్థానిక మంగపతిరావు భవనంలో ఆదివారం గడ్డిపాటి రాజారావు అధ్యక్షతన జరిగిన సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న విధంగా బయ్యారంలో ఉక్కు కర్మాగారం నిర్మాణానికి వేచి చూస్తున్న రాష్ట్ర ప్రజలకు ఈసారి కూడా బడ్జెట్ కేటాయింపులో కేంద్ర ప్రభుత్వం మొండిచేయి చూపిందని ఘాటుగా విమర్శించారు. బిజెపి పాలిత రాష్ట్రాలకు అధిక బడ్జెట్ కేటాయిస్తున్న కేంద్ర ప్రభుత్వం, ఎనిమిది ఎంపీలను గెలిపించిన ప్రజలు, రాష్ట్రానికి బడ్జెట్ కేటాయించక పోవడం వెనుక ఉన్న మతలబ్‌ను రాష్ట్ర ప్రజలు తెలుసుకోవాలన్నారు.



పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి పార్టీకి ఓట్లు క్రాస్ చేసి ఎనిమిది ఎంపీ సీట్లు గెలవడానికి కారణం అయిన బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ వామపక్షాలను విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. బీఆర్ఎస్ పార్టీ బిజెపి విషయంలో స్పష్టమైన వైఖరి వెల్లడించని ఎడల ఆపార్టీ ఉనికి ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై క్షేత్ర స్థాయి నుండే వ్యతిరేకత ప్రారంభం అయిందని, హామీలను అమలు చేయకుంటే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు చరమగీతం పాడేందుకు సిద్ధం కానున్నారని హెచ్చరించారు. కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి, రాష్ట్రంలో మొదటి సారిగా అధికారంలోకి చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేసేందుకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలువాల సత్యవతి, నాయకులు వీపీ వెంకటేశ్వర్లు, అంబటి వీరాస్వామి, ఇమ్మడి గోవింద్, మల్లెల నాగమణి, కందునూరి ఈశ్వర్ లింగం, బొబ్బా ఉపేందర్, టి.రమా, సిహెచ్ మౌనిక, భాగం లోకేశ్వర్‌రావు, కై.బాబు, చింత బాబు, కె.రామకృష్ణ, ఎస్‌కే.మౌలానా తదితరులు ఉన్నారు.

మహాకవి దాశరథిని మరిచిన 'మహానుభావులు'







- దాశరథి జయంతి ఉత్సవాల సందర్భంగా పలికిన ఎమ్మెల్సీ మాటలు నీటి మూట లేనా..!
- మండల అభివృద్ధికి పార్టీలకతీతంగా పనిచేస్తానంటివి.. సంవత్సరమంతా దాశరథిని స్మరించుకుంటూ వివిధ కార్యక్రమాలు చేద్దామన్న మాటలు ఏమయ్యాయి సారూ..
- నాడు వారం రోజులు దాశరథి నామం జపించావు..
- నా ఎమ్మెల్సీ నిధులన్ని చిన్న గూడూరు మండలానికంటివి.. ఎక్కడికి మళ్ళించావు సారూ.. ఆ నిధులు..

నవతెలంగాణ-చిన్నగూడూరు

మహాకవి దాశరథి కృష్ణమాచార్యులు 99వ జన్మదినోత్సవం సందర్భంగా 100వ జయంతి వచ్చే వరకు దాశరథి ని స్మరించుకుంటూ కార్యక్రమాలకు శ్రీకారం చుడుతానని,; చిన్న గూడూరు మండలాన్ని తన నిధులతో అభివృద్ధి పరుస్తానని శాసనమండలి సభ్యులు తక్కళ్లపల్లి రవీందర్ రావు పలికిన మాటలు గుర్తుకొస్తున్నాయి. 99వ దాశరథి జయంతిని పురస్కరించుకొని విజయవంతంగా సంవత్సరం పాటు కార్యక్రమాలు చేసుకుందామని చిన్న గూడూరు మండల కేంద్రంలోకి వచ్చి నాయకులతో చర్చించి, కమిటీలను ఏర్పాటు చేసి ఉత్సాహపరిచిన ఎమ్మెల్సీ రవీందర్‌రావు ప్రస్తుతం ఎటువంటి దాశరథి యొక్క కార్యక్రమాలు చేయకపోవడం ఏంటని దాశరథి అభిమానులు, సాహిత్యకారులు, సామాన్యులు అర్థం కాని ప్రశ్నలా మిగిలింది. చిన్నగూడూరు మండల కేంద్రంలోని వివిధ పార్టీల ముఖ్య నాయకుల సమక్షంలో పలికిన మాటలు నీటి మూటలేనా అని ప్రశ్నిస్తున్నారు సామాన్య ప్రజలు.

● మొదటినుంచి రాజకీయ నాయకులు మహాకవికి వెన్నుపోటుదారులే

దాశరథి కృష్ణమాచార్య తెలంగాణ సాయుధ పోరాటం మొదలు నుంచి, తెలంగాణ విముక్తి వరకు, తాను ఎన్నో వంచనలకు గురై, అనేక కష్టాలను ఎదుర్కొన్న వ్యక్తి దాశరథి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆస్థానకవి ప్రసిద్ధి చెందిన వ్యక్తిగా పేరుగాంచారు. ఎన్టీఆర్ హయంలో నిర్దాక్షిణ్యంగా పదవీ నుంచి దించి ఘోరమైన అవమానానికి గురైన ఘటన. గుర్తుకువస్తుంది. మహాకవి దాశరథి కృష్ణమాచార్యులు భూమికోసం, భుక్తి కోసం, బానిస బతుకులను వ్యతిరేకిస్తూ అనేక కావ్యాలను, రచనలను రజింపజేసి అనేకమందికి ఆలోచనా కలిగించిన గొప్ప మేధాశక్తి దాశరథి.రాజకీయ నాయకులు దాశరథి జయంతి, వర్ధంతి రోజున వారి విగ్రహాలకు పూలమాలలు వేసి ఊక దంపుడు ఉపన్యాసాలు చేసి అది చేస్తాం..ఇది చేస్తామని ని చెప్పి జారుకోవడం నేటి రాజకీయ నాయకుల దుస్థితి అని ప్రజలు ఆరోపిస్తున్నారు. పార్టీలకతీతంగా పనిచేస్తాను, జిల్లా అభివృద్ధి, మండల అభివృద్ధియే నాధ్యేయమని వారం రోజులపాటు చిన్నగూడూరు మండలం నాయకులతో మాట్లాడిన నీమాటలు ఉత్తవేనని తేలింది.

● దాశరథిని కించపరిచినట్లే

దాశరథి కృష్ణమాచార్యులు 99వ జయంతి సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు . చిన్న గూడూరు మండల అభివృద్ధికి తన కృషి ఉంటుందని, అలాగే దాశరథి కమిటీని ఏర్పాటుచేసి అభివృద్ధి బాటలు వేసుకుందామన్న మాటలు వదిలిన మీరు దాశరథిని కించపరిచినట్లేనని దాశరథి అభిమానులు, సాహిత్యకారులు పెదవీ విరుస్తున్నారు.

ఉద్యమకారులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి

నవతెలంగాణ-మహబూబాబాద్



తెలంగాణ ఉద్యమకారులకు ఇంటి స్థలం కేటాయించాలని ఉద్యమకారులు అహ్మద్ ఖాన్, దార్ల శివరాజ్‌లు కోరారు. మహబూబాబాద్ పట్టణ శివారులోని ఒక కాలనీలో తెలంగాణ ఉద్యమకారుల సమావేశం ఆదివారం జరిగింది. ఈసమావేశంలో వారు మాట్లాడారు. ప్రతి ఉద్యమ కారుడికి ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ప్రకటించినట్టు 250 చదరపు గజాల స్థలం ఇవ్వాలని, లేనిపక్షంలో దానిని సాధించడానికి మరో ఉద్యమానికి పూనుకోవాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వంలో మోసపోయిన తమకు ఈప్రభుత్వం కూడా కాలం దాటవేసే ధోరణిలో ఉందని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఉద్యమకారులు ఇళ్ల స్థలాలను పొందాలని, ఐదారు నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నాయి కాబట్టి ఈలోపు స్థానిక ఎమ్మెల్యే, ఎంపీలపై తీవ్రమైన ఒత్తిడి తీసుకొచ్చి స్థలం సాధించుకోవాలని ఉద్యమకారులు పట్టుదలతో కృషి చేయాలని, వంద రోజులలో ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని ప్రభుత్వం ఇంతవరకు ఇవ్వకపోవడంతో మహబూబాబాద్‌ఉద్యమకారులు తీవ్రమైన ఆవేశంతో, ఆవేదనతో ఉన్నారని, రాబోయే స్థానిక సంస్థలఎన్నికల సమయంలో అధికార పార్టీ ప్రచారానికి కూడా ఉద్యమకారులు అడ్డుకునే ప్రయత్నాలు చేస్తామని హెచ్చరించారు. గత ప్రభుత్వంలో మహబూబాబాద్ పట్టణంలోని ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న భూ అక్రమాణదారులు ప్రస్తుతం ఈప్రభుత్వంలో కూడా లోపాయి కారిగా ఆస్థలాలను కాపాడుకునే ప్రయత్నాలు చేస్తున్నట్టు ఉద్యమకారులు మండిపడ్డారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్న అక్రమణదారులు ఆప్రభుత్వ భూమిని ప్రభుత్వానికి అప్పగించాలని, లేనిపక్షంలో ఆప్రభుత్వ స్థలాలలో ఉద్యమకారులు ప్రవేశిస్తారని, ప్రభుత్వ భూములు ఆక్రమించుకున్న భూ అక్రమాణదారులకు ఉద్యమకారులు హెచ్చరించారు. ఇళ్ల స్థలాల కోసం ఎలాంటి ఉద్యమాలకైనా సిద్ధం కావాలన్నారు. ఈకార్యక్రమంలో ఉద్యమకారులు అహ్మద్‌ఖాన్, దార్ల శివరాజ్, పుచ్చకాయల రామకృష్ణ, చెక్కల అశోక్, తెలంగాణ శ్రీను, పొన్నాల యుగేంధర్, ఇంతియాజ్, నాసర్, గుంజే హన్మంతు అంబరీషలతోపాటు దాదాపు 40మంది ఉద్యమకారులు పాల్గొన్నారు.

సమాజ సేవకు మహా సంకల్పం అవసరం

- పీఏసీఎస్ చైర్మన్ కాకి రాల హరిప్రసాద్

నవతెలంగాణ-తొర్రూర్



సమాజ సేవకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, సమాజ సేవ చేసేందుకు మహాసంకల్పం అవసరమని పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ అన్నారు. తొర్రూరు పీఏసీఎస్ చైర్మన్, డీసీసీబీ డైరెక్టర్ కాకిరాల హరి ప్రసాద్ జన్మదినం సందర్భంగా ఆదివారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతిభవనంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా హరి ప్రసాద్ మాట్లాడుతూ రక్తదానం మహాదానమని, ఆపద సమయాల్లో ప్రాణాలు కాపాడేందుకు రక్తం అవసరం అవుతుందన్నారు. యువత, స్వచ్ఛంద సంస్థలు చేసే సామాజిక సేవా కార్యక్రమాలకు చేయూత అందించాల్సిన అవసరం ఉందన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలు చేసే వారికి సమాజంలో గుర్తింపు ఉంటుందన్నారు. యువత సేవా కార్యక్రమాలను రూపొందించుకొని ముందుకు సాగడం అభినందనీయమన్నారు. రాజకీయాలు ప్రజల బాగు కోసమేనని, ప్రజలను అభివృద్ధికి తీసుకురావడమే ధ్యేయంగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు, కాకిరాల అభిమానులు, పలు గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వావిలాల గ్రామ గౌడ సంఘం నూతన కమిటీ ఎన్నిక

- అధ్యక్షుడిగా బాలగాని శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ-నెల్లికుదురు



మండలంలోని వావిలాల గ్రామ గౌడ సంఘం నూతన కమిటీని ఏకాగ్రవంగా గౌడ కులస్తులు ఎన్నుకున్నారు. ఆదివారం శ్రీకంఠమహేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో గౌడ కులస్తుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకునే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వావిలాల గ్రామ నూతన గౌడ సంఘం అధ్యక్షుడిగా బాలగాని శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షుడిగా మద్దెల శోభన్ గౌడ్, కార్యదర్శిగా దేశగాని యాకన్న గౌడ్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు బాలగాని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గౌడ సంఘం అభివృద్ధి కోసం పాటుపడతానని, కుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తానన్నారు. గౌడ కులస్తులకు ఏసమస్య వచ్చినా నా సమస్యగా భావించి పరిష్కారం చేసేంతవరకు పోరాటం చేస్తానని తెలిపాడు. సంఘం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. సంఘం అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించి అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేధం అమలు జరిగేనా..?

- నిబంధనలకు తూట్లు..
- ప్లాస్టిక్ నిషేధం అమలుపై నిర్లక్ష్యం
- విచ్చలవిడిగా వినియోగిస్తున్న ప్రజలు..
- పట్టించుకోని మున్సిపల్ అధికారులు





నవతెలంగాణ-తొర్రూర్

నిత్యజీవితంలో ప్లాస్టిక్ వస్తువుల వాడకం ఒక భాగమైంది. వీటి వినియోగాన్ని నిషేధించాలన్న జాతీయ కాలుష్య నియంత్రణ మండలి సూచన అన్ని మున్సిపాలిటీలలో అమల్లోకి వచ్చినా పూర్తిస్థాయిలో అరికట్టలేకపోతున్నారు. సరైన పర్యవేక్షణ లేకపోవడంతో విక్రయాలు యధేచ్ఛగా సాగుతున్నాయి. గత సంవత్సరం తొర్రూర్ మున్సిపాలిటీలో ప్లాస్టిక్ వాడకంపై మున్సిపల్ అధికారులు, సిబ్బంది కఠినంగా వ్యవహరించారు. ఎక్కడ ప్లాస్టిక్ కవర్లు కనిపించినా సీజ్ చేశారు. జరిమానా విధించారు. ప్రస్తుతం అధికారులు పట్టించుకోకపోవడంతో డివిజన్ కేంద్రంలో ప్లాస్టిక్ విచ్చలవిడిగా వినియోగిస్తున్నారు. పట్టణంలో ఎక్కడపడితే అక్కడ ప్లాస్టిక్ వ్యర్థాలు కుప్పలుకుప్పలుగా పడి ఉన్నాయి.

● ప్రజల్లో మార్పుతోనే..

మున్సిపాలిటీల్లో 120 మైక్రాన్ల కంటే తక్కువ ఉన్న పాలతిన్ పూర్తిగా నిషేధించారు. 120 మైక్రాన్ల కంటే తక్కువగా ఉన్నవి, ఒకసారి వాడినవి ఉన్న ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ యాక్ట్ 1988 ప్రకారం సీఎండీఏ హైదరాబాద్ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం సామాగ్రి జప్తు, రూ.5000 నుంచి రూ.పదివేల వరకు జరిమానా, లైసెన్స్ రద్దుతో పాటు చట్ట ప్రకారం చర్యలుంటాయని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నిషేధం అమలుకు ముందు నుంచే వ్యాపారస్తులకు, ప్లాస్టిక్‌ను విక్రయించే వారికి నిషేధంపై మున్సిపల్ అధికారులు వివరించారు. ప్రజల్లో మార్పు వచ్చేందుకు చేతి సంచులతోనే కూరగాయల మార్కెట్‌కు రావాలని, ప్లాస్టిక్ నిషేధం ఉందని, ఎవరు ప్లాస్టిక్ వినియోగించినా మున్సిపల్ చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆతర్వాత అధికారులు ప్లాస్టిక్ గురించి పట్టించుకోవడమే మానేశారు. దీంతో ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని తగ్గించిన ప్రజలు తిరిగి వాటి వాడకాన్ని ప్రారంభించారు. బట్ట సంచులు వాడినా వారి చేతుల్లో నేడు ప్లాస్టిక్ కవర్లు కనిపిస్తున్నాయి. ప్రజల్లో స్వచ్ఛందంగా మార్పు వస్తే తప్ప ప్లాస్టిక్ వాడకం తగ్గదు.

● చెత్తలో కలిపేస్తున్నారు..

త్వరలో మున్సిపాలిటీలో ప్రతిరోజు నాలుగు నుంచి ఐదు మెట్రిక్ టన్నుల చెత్త వెలవడుతుంది. తడి పొడి చెత్తలను ప్లాస్టిక్ కవర్‌లోనే వేసి మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు అందిస్తున్నారు. మున్సిపాలిటీలో వెలువడే చెత్తలో సుమారుగా 20 శాతం ప్లాస్టిక్ కవర్లే కనిపిస్తున్నాయి. ఒక ప్లాస్టిక్ కవర్ భూమిలో కలిసి పోవాలంటే 100 సంవత్సరాలు పడుతుందని వ్యవసాయ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. భూమిపై ప్లాస్టిక్ కవర్లు పడేస్తే వర్షపు నీరు భూమిలోకి ఇంక కుండా అడ్డుకుంటుందని, భూసారం కోల్పోవడంతో పాటు భూగర్భ జలాలు పెరగకుండా నిరోధిస్తుందని పేర్కొంటున్నారు.

చర్యలు తీసుకుంటాం..



ప్లాస్టిక్ వాడకంపై నిషేధం అమలులో ఉంది. ప్రజలకు ప్లాస్టిక్ వాడకం చేయవద్దని అవగాహన కల్పించడంతోపాటు వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. అవగాహన కల్పిస్తున్నాం. పలువురు వ్యాపారులకు జరిమానాలు విధించాం. 100 శాతం ప్లాస్టిక్ నిషేధం అమలయ్యేందుకు కృషి చేస్తాం. ఇందుకు వ్యాపారస్తులు, ప్రజలు కూడా సహకరిస్తే ప్లాస్టిక్‌ను పూర్తిస్థాయిలో నిషేధించేందుకు అవకాశం ఉంటుంది.

-పి.శాంతి కుమార్, మున్సిపల్ కమిషనర్

ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించాలి.



ప్లాస్టిక్ వాడకం మనం నివారించ లేకపోతే రాబోయే కొద్ది రోజుల్లో అతివృష్టి, అనావృష్టి కలిగి ప్రాణకోటికి నీటితో ఇబ్బ ంది ఎదురవుతుంది. ప్లాస్టిక్ కవర్ల లాంటివి భూమిపై పడి నవి వాటిపై మట్టిపడి అలాగే పేరుకుపోయి వర్షాలు పడినప్పుడు నీటిని భూమిలోకి ఇంక కుండా వృధాగా అయ్యి సముద్రం పాలవుతున్నాయి. భూమిలో జలమట్టం అందకుండా లోపటికి వెళ్లడం జరుగుతుంది. ఫలితంగా వృక్షజాతికి, ప్రాణకోటికి బతకడం కష్టమవుతుంది.

-దారం కుమారస్వామి,
పర్యావరణ ప్రేమికుడు



ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించండి

- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పొన్నాల గోపాల్ రెడ్డి

నవతెలంగాణ-తొర్రూర్

ఉపాధ్యాయ సమస్యలపై మండలిలో ప్రశ్నించే గొంతుకకు ఉపాధ్యాయులు పట్టం కట్టాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పన్నాల గోపాల్ రెడ్డి అన్నారు. వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పన్నాల గోపాల్ రెడ్డికి మద్దతుగా ఆదివారం డివిజన్ కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించేలా మండలిలో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తానని తెలిపారు. తాను గెలిస్తే ఉపాధ్యాయులు, వివిధ రంగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల వాణిని కౌన్సిల్‌లో బలంగా వినిపించగలనని, పోరాడగలనని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల ఓట్లతో ఎమ్మెల్సీగా గెలిచిన అభ్యర్థులు ఉపాధ్యాయుల సంక్షేమాన్ని విస్మరించారని తెలిపారు. సీపీఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసేందుకు, నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరుకి కృషి చేస్తానని తెలిపారు. ఉపాధ్యాయులు రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలోచించి ఓటు వేయాలని తెలిపారు. గత నాలుగు దశాబ్దాలుగా ఉపాధ్యాయ ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొనానని, తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం తన అభ్యర్థిత్వానికి మద్దతు తెలిపారని గుర్తు చేశారు. ఉపాధ్యాయ సేవకుడిగా తనను గుర్తించి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీజేఎస్ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన నాగేశ్వరరావుయాదవ్, నాయకులు వంగాల వెంకట్‌రెడ్డి, పాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

- వ్యక్తిపై కేసు నమోదు

నవతెలంగాణ-తొర్రూర్(దంతాలపల్లి)

ఇసుకను అక్రమంగా ఎవరు తరలించినా కఠిన చర్యలు తప్పవని దంతాలపల్లి ఎస్సై పి.రాజు హెచ్చ రించారు. ఆదివారం పెద్దముప్పారం గ్రామంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్(టీఎస్ 26 ఎఫ్ 0440) ను ఆదివారం సీజ్ చేసినట్లు తెలిపారు. దంతాలపల్లి మండలం పెద్ద ముప్పారం గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ జంగారబోయిన సైదులుపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై రాజు తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎవరు ఇసుకను తరలించినా చర్యలు తప్పవన్నారు.

108 వాహనంలో సాధారణ ప్రసవం

నవతెలంగాణ-గూడూరు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చెందిన నాగమ్మ గూడూరు మండలానికి చెందిన 108 వాహనంలో సాధారణ ప్రసవం జరిగింది భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వివాహానికి హాజరైన నాగమ్మకు పురిటి నొప్పులు రావడంతో భద్రాద్రి ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్య సిబ్బంది సూచన మేరకు వరంగల్‌లోని సీకేఎం ఆసుపత్రికి తరలించారు. ఈక్రమంలో రెండు 108 అంబులెన్స్ లో షిఫ్టింగ్ అయి మూడో వాహనం గూడూరు మండల కేంద్రం చెందిన వాహనంలో వరంగల్ సీకేఎంకు వెళ్తున్న గ్రామంలో మధ్యమార్గంలో పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో అంబులెన్స్‌లో ఈఎంటి శ్రీనివాస్ చాకచక్యంగా వ్యవహరించి సాధారణ ప్రసవం చేశారు. తల్లి బిడ్డలు ఇద్దరు క్షేమంగా ఉన్నట్లు తెలిపారు. సీకేఎం ఆసుపత్రికి తరలించారు. సరియైన సమయానికి డెలివరీ చేసి ఇద్దరి ప్రాణాలను కాపాడిన ఈఎంటీ శ్రీనివాస్, పైలట్ శ్రీకాంత్‌లను హాస్పిటల్ సిబ్బంది, కుటుంబ సభ్యులు అభినందించారు.

వధూవరులను ఆశీర్వదించిన ఎర్రబెల్లి

నవతెలంగాణ-పెద్దవంగర:



బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు దుంపల జమున-సమ్మయ్యల కుమారుడు సురేష్ కుమార్-రోహిత వివాహ వేడుకలు ఓ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ నాయకులు సునీల్‌రెడ్డి, సంజయ్ కుమార్, సుధీర్, కృష్ణమూర్తి, వేముల రఘు, ఎండీ. షర్ఫోద్దీన్ రాము, పటేల్ నాయక్, అశోక్ తదితరులు ఉన్నారు.

మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

నవతెలంగాణ-గూడూరు



మండలంలోని ఎస్సీ కాలనీకి చెందిన నిరుపేద మైదం సూరమ్మ ఇటీవల మరణించగా వారి కుటుంబానికి జాంబవ దళిత వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు కత్తి స్వామి ఆధ్వర్యంలో ఆదివారం అర కింటా బియ్యం అందజేశారు. ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో జాంబవ దళిత వెల్ఫర్ సొసైటీ సంఘ సభ్యులు కందికట్ల భిక్షపతి, బోడ వెంకన్న, కందిక కృష్ణ, కందిక శంకర్, హెచ్.సునీల్, మాజీ వార్డు సభ్యుడు హెచ్. శివ, ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ మందుల ప్రవీణ్, బొడ్డు దర్గయ్య, నమిలిరమేష్, చాగంటి రవి, పొలేపాక యాకయ్య, గొడిశాల ప్రభాకర్, సదిరం విష్ణు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
సోమవారం ఫిబ్రవరి 24, 2025

అభిమానం చాటుకున్న నవీన్‌యాదవ్

నవతెలంగాణ-మహాదేవపూర్



మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు శ్రీనుబాబుపై మండలంలోని యూత్ కాంగ్రెస్ నాయకుడు కాట్రేవుల నవీన్ యాదవ్ తన రక్తంతో ఫోటో వేయించి అభిమానం చాటుకున్నాడు. యూత్ కాంగ్రెస్ నాయ కుడు శీనుబాబు జన్మదినం పురస్కరించుకొని ఈ ఫోటో తయారు చేసినట్టు చెప్పారు.

దేవాలయానికి మైక్ సెట్ అందజేత

నవతెలంగాణ -ములుగు



వీరభద్రరావు మైన్స్ యజమాని కృష్ణ కాంత్ మల్లంపల్లి మండల కేంద్రంలోని దేవాలయానికి అవసరమైన రూ.25000 వేల విలువైన మైక్ సెట్‌ను విరాళంగా ఇచ్చారు. ఆయన ఆదేశాల మేరకు ఎడ్ల అనిల్ రెడ్డి ఆదివారం గుడి పూజారికి అందించారు. ఈ కార్యక్రమంలో గోల్కొండ రాజు, తోటకూర శ్రీకాంత్, మైన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన కోటగుళ్లు

- 26 నుండి 28 వరకు కార్యక్రమాలు
- 26న శివ కళ్యాణ మహోత్సవం,
- 27న అన్నపూజ,
- 28న స్వామి వారి ఊరేగింపు
- భారీ ఏర్పాట్లు చేస్తున్న కోటగుళ్లు పరిరక్షణ కమిటీ
- ముఖ్యఅతిథిగా హాజరుకానున్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-గణపురం



కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపే శ్వరాలయం కోటగుళ్ల శివరాత్రి మహోత్సవాలకు ముస్తాబైంది. ఈనెల 26 బుధవారం నుండి 28 శుక్రవారం వరకు కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 26న ఉదయం గణపతి పూజతో అర్చకులు గంగాధర్, నాగరాజులు కార్యక్రమాలకు అంకురార్పణ చేయనున్నారు. మొదట గణపతి పూజతో పూజలు ప్రారంభం కానున్నాయి. అనంతరం స్వామివారికి రుద్రాభిషేకం, మధ్యాహ్నం పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ, రాత్రి 8 గంటలకు శివ కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించనున్నారు 27 గురువారం ఉదయం స్వామివారికి మహా అన్నపూజ, 28 శుక్రవారం సాయంత్రం స్వామివారి ఊరేగింపు జరగనుంది. శివరాత్రి జాగరణ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలు పట్టాభి సీతా రామచంద్రస్వామి ఆలయ శ్రీరామ భజన మండలి ఆధ్వర్యంలో భజన కార్యక్రమం నిర్వహించనున్నారు. శివరాత్రి మహోత్సవాలకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, పద్మ దంపతులు హాజరుకానుండగా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.

నవ సమాజ నిర్మాణమే స్వేరోల లక్ష్యం

- ములుగు జిల్లా స్వేరో కమిటీ ఎన్నిక

నవతెలంగాణ - ములుగు



నవ సమాజ నిర్మాణమే స్వేరోల లక్ష్యమని స్వేరో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అమ్మఒడి సుభద్ర శ్యామల అన్నారు. ములుగు జిల్లాలో ఆదివారం స్వేరోస్ జిల్లా నూతన కమిటీ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సుభద్ర శ్యామల హాజరై మాట్లాడారు. బడుగు బలహీన వర్గాల కోసం కులమతాలకు అతీతంగా, పార్టీలకతీతంగా నవ సమాజ నిర్మాణానికి స్వేరో పనిచేసుందన్నారు. స్వేరోస్ ఫౌండర్ చైర్మన్ ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ ఆశయాల కోసం జిల్లా కమిటీ నిర్మాణం చేసినట్టు చెప్పారు. స్వేరో ఎస్డీసి ఇన్చార్జ్ బొట్ల ప్రశాంత్, స్వేరో రాష్ట్ర ఈసీ మెంబర్ మారేపల్లి మనోజ్ మాట్లాడుతూ భావితరాలకు బంగారు భవిష్యత్ ఇవ్వడమే స్వేరోల లక్ష్యమని అన్నారు. స్వేరో ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ శనిగరపు శ్రీనివాస్ మాట్లాడుతూ అక్షరం ద్వారానే సమాజాన్ని నిర్మిస్తామని అన్నారు. అనంతరం స్వేరో నూతన కమిటీని సు భద్ర శ్యామల ప్రకటించారు. స్వేరో ములుగు జిల్లా కమిటీ అధ్యక్షురాలుగా వీరబోయిన విజయలక్ష్మి ము దిరాజ్ ఉపాధ్యక్షులుగా ఎండి పాషా, ఉపాధ్యక్షురాలు గా పోరిక రజిత, ప్రధాన కార్యదర్శిగా ఎం పెళ్లి రా జు, కోశాధికారిగా పోరిక బాలాజీ, అధికార ప్రతినిధి గా సురేందర్‌నాయక్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కా వేరి రజినీకాంత్, సహాయ కార్యదర్శిగా నేరెళ్ల శ్రీకాం త్, సహాయ కార్యదర్శిగా అన్నారపు కిషన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఎనకపల్లి, రాపల్లికోట అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచారం

నవతెలంగాణ-మహాదేవపూర్



గత 15 రోజుల క్రితం కాటారం మహదేవపూర్ మధ్యలో ఉన్న నస్రుపల్లి అటవీ ప్రాంతంలో పెద్దపులి కనపడిందని అది మహాదేవపూర్ అడవిలో పోయినట్టు ప్రత్యక్ష సాక్షి చెప్పిన విషయం విధితమే. కాటారం మహదేవపూర్ అటవీశాఖ అధికారులు అటవీ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టడంతో మరికొద్ది రోజులకు గంగాపురి గుండ్రాత్‌పల్లి, అన్నారం పలుగుల, బీరసాగర్ అటవీ ప్రాంతంలో పులిజాడలు పాదముద్రలు కనిపెట్టిన అటవీశాఖ అధికారులు ట్రక్ కెమెరాలు ఏర్పాటు చేశారు. పలుగుల గ్రామంలో ఒక పశువు కళేబరం దొరకడంతో ఇది కచ్చితంగా పెద్దపులి చంపి ఉంటదని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అంతకుముందు మంచిర్యాల జిల్లా భీమారం మండలంలో ఒక పశువును పెద్దపులి దాడి చేసినట్టు సమాచారం. తాజాగా ఎనకొపెల్లి, రాపెల్లికోట, ప్రతాప్‌గిరి, లింగాపూర్ అటవీ ప్రాంతంలో పులితోగు వద్ద పెద్దపులి నీటి కోసం వచ్చినట్టు ఎంకేపల్లి గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కాగా, పులి సంచరిస్తుందని భయంతో చాలామంది రాత్రి వేళలో మోటర్ సైకిల్ పై తిరగడం లేదు. మహాదేవపూర్, కాళేశ్వరం కాటారం మధ్యలో ఉన్న చాలామంది బస్సులో ప్రయాణం చేస్తున్నారు. ఇప్పటికైనా ఫారెస్ట్ అధికారులు సిబ్బందిని పెంచి పులిజాడను కనుక్కొని ప్రజల భయాందోళన లేకుండా చేయాలని స్థానికులు కోరుతున్నారు

ఆరోగ్యానికి దివ్యౌషదం తెల్లకల్లు...

- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

నవతెలంగాణ-మహదేవపూర్



తెలంగాణలో సురాపానకంగా బావించే తెల్లకల్లు ఆరోగ్యానికి దివ్య ఔషధంగా పని చేస్తుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ తెలిపారు. మహాముత్తారం మండలం సింగారం గ్రామంలోని తాటివనంలో ఆయన తాటికల్లు సేవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి సిద్దంగా లభించే తెల్లకల్లును ప్రతి ఒక్కరు సేవించడం ద్వారా అనేక ప్రయోజనాలు ఉంటాయన్నారు. తెల్లకల్లును డాక్టర్లు, శాస్త్రవేత్తలు సైతం చెబుతుంటారని, అనేక వ్యాధులకు ఔషధంగా పనిచేస్తుందని వివరించారు. ప్రతి రోజు గౌడలు ఉదయం, సాయంత్రం తాటి చెట్లు ఎక్కి తాటి కల్లు తీసి మన ఆరోగ్యం కోసం కష్టపడుతుంటారని కొనియాడారు. కులవ వృత్తులను ప్రోత్సహించాలన్నదే తన లక్ష్యమని, గతంలో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో సైతం తెల్లకల్లు సేవించి కల్లు ప్రత్యేకతను చాటానని, ఈనాడు మళ్లీ మంథని కేంద్రానికి 75కిలో మీటర్ల దూరంలో ఉన్న సింగారం వచ్చి ఇక్కడి నుంచి కల్లు విశిష్టతను చెప్పడం జరుగుతుందన్నారు. ఇంగ్లీష్ మందులైన రమ్ము, బ్రాండీ, విస్కీ, బీర్‌లాంటివి సేవిస్తే ఆరోగ్యం చెడిపోతుందని, ఆ బాటిల్స్‌పైనే ఆరోగ్యానికి హనికరం అని రాసి ఉంటుందనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. సింగారం గ్రామంలో ఆరువై పాల్లు ఉన్నాయంటే ఇక్కడ ఎక్కువ శాతం గౌడలు ఉంటారన్నారు. ప్రకృతిసిద్దంగా లభించే తెల్లకల్లును ప్రతి ఒక్కరు సేవించి సంపూర్ణ ఆరోగ్యం పొందాలని పిలుపునిచ్చారు. ఆయన వెంట మహాముత్తారం నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



తొమ్మిదిమంది మావోయిస్టు దళ సభ్యుల లొంగుబాటు

ములుగు ఓఎస్డి మహేష్ గీతే బాబా సాహెబ్

నవతెలంగాణ- ములుగు

నిషేధిత సీపీఐమావోయిస్టు పార్టీకి చెందిన 9మంది దళ సభ్యులు ములుగు ఓఎస్డి మహేష్ గీతే బాబా సాహెబ్ ఎదుట లొంగిపోయారు. ఆదివారం ఏటూరునాగారం లోనీ ఏఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఓఎస్డీ వివరాలను వెల్లడించారు. ములుగు జిల్లా పోలీసులు, 39బెటాలియన్ సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ అధికారులు ఆదివాసీ ప్రజల సంక్షేమం కోసం నిర్వహిస్తున్న ఆపరేషన్ చేయూత కార్యక్రమంలో భాగంగా ఆదివారం నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన 9మంది సభ్యులు పోలీసుల ఎదుట లొంగిపోయినట్లు తెలిపారు. బీజాపూర్ జిల్లా మడకం ఉంగ అలియాస్ ఉంగయ్య, మడకం ఇడ్మి అలియాస్ హిడ్మేపోడియం కోస అలియాస్ కోసయ్య, సోడి జోగి, కుంజం ఐతే, సోడి బుద్ర, కుంజం కోస, పొడియం ఐతే, కుంజం కోస పోలీసుల ఎదుట లొంగిపోవడం జరిగిందని అన్నారు. అజ్ఞాతంలో ఉన్న మిగతా సభ్యులు జనజీవన స్రవంతిలో కలవాలని అన్నారు. వారికి జీవనోపాధి, పునరావాసం కల్పించడం కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ, అసిస్టెంట్ కమాండెంట్ సతీష్ కుమార్, సర్కిల్ ఇన్స్పెక్టర్ అనుముల శ్రీనివాస్ ఏటూరునాగారం, ఏటూరునాగారం,మంగపేట ఎస్సైలు తాజుద్దీన్, టీవీ ఆర్ సూరి పాల్గొన్నారు.

ఆగి ఉన్న లారీని ఢీకొన్న మరో లారీ

- భారీగా నిలిచిపోయిన వాహనాలు

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం మైలారం గ్రామంలో ఆదివారం ఆగి ఉన్న లారీని మరో లారీ వెనుక నుండి ఢీకొట్టడంతో పరకాల భూపాలపల్లి రహదారిలో భారీగా వాహనాలు నిలిచిపోయాయి. దీంతో గణపురం ఎస్ఐ రేఖ అశోక్ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. భారీగా వాహనాలు నిలిచిపోవడంతో ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. ఎవరికి ఎలాంటి సంఘటన జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.

విశ్వకర్మ వివాహ పరిచయ వేదిక

- విశ్వకర్మ ఫౌండేషన్ అధ్యక్షులు రవీంద్రాచారి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

విశ్వకర్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆచార్య జయ శంకర్ భూపాలపల్లి జిల్లా విశ్వ బ్రాహ్మణుల వివాహ పరిచయ వేదిక కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని సంఘమిత్ర కళాశాలలో నిర్వహించారు. విశ్వకర్మ ఫౌండేషన్ అధ్యక్షులు రవీంద్రాచారి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సుమారు 70 మంది వధూవరులు పాల్గొని వారి పేర్లు నమోదు చేసుకున్నట్లు విశ్వ బ్రహ్మణ వివాహ పరిచయ వేదిక కమిటీ సభ్యులు రామగిరి సదానందచారి తెలిపారు. సమాజంలో మారుతున్న పరిణామాలకు అనుగుణంగా కుటుంబ సమన్వయాన్ని పెంపొందించేందుకు, యువతకు అనుకూలమైన వివాహ సంబంధాలను ఏర్పరచేందుకు ఈ పరిచయ వేదికను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో ఇలాంటి కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ ఫౌండేషన్ సభ్యులు కట్ట రామచంద్ర మూర్తి,బెతోజు భారత్ కుమార్, నవీన్‌కుమార్, తిరుమల చారి, కట్ట శంకర మూర్తి,రాజేష్, సాంబమూర్తి, రమేష్, రవీంద్రాచారి తదితరులు పాల్గొన్నారు.



కాళేశ్వరంలాలయంలో ప్రత్యేక పూజలు

- పలువురు అధికారులు, రాజకీయ నాయకులు అభిషేకాలు

నవతెలంగాణ-కాళేశ్వరం



శ్రీ కాళేశ్వర ముక్తీశ్వరస్వామి ఆలయంలో భక్తుల సందడి నెలకొంది. ముందుగా గోదావరి నీటిలో స్నానాలు చేసి ప్రత్యేక పూజలు చేశారు. కాళేశ్వరం ముక్తేశ్వర స్వామికి అభిషేక పూజలు చేశారు. వివిధ శాఖల అధికారులు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థిని ఆదరించాలి

నవతెలంగాణ-మహదేవపూర్

మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ బలపర్చిన ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని ఆదరించాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. మహదేవపూర్ మండలంలో శనివారం రాత్రి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయితే ప్రకాష్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు మండల కాంగ్రెస్ అధ్యక్షులు అక్బర్ ఖాన్ మాజీ ఎంపిటిసి ఆకుతోట సుధాకర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు వామన్ రావు, గుడాల శ్రీనివాస్ మెగాని అశోక్ ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ, బీఆర్ఎస్ స్నేహం బయపడిందన్నారు. అందుకే బీఆర్ఎస్ అభ్యర్థినిని పెట్టలేదని అన్నారు. నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని టీచర్లను పట్టభద్రులను కోరారు.



బాధిత కుటుంబానికి సడవలి ఆర్థికసాయం

నవతెలంగాణ-మహదేవపూర్

మహాముత్తారం మండలం కనుకునూరు గ్రామానికి చెందిన ఆలం శ్రీదేవి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సడవలి పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీ తోలం వెంకటేష్, మాజీ సర్పంచ్ ఆత్కూరు పోషయ్య, నాయకులు తిరుపతి, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సీతక్క పరామర్శ

నవతెలంగాణ-ములుగు

మణుగూరు పట్టణంలో మంత్రి వ్యక్తిగత సహాయకుడు(పిఏ) బండారి సతీష్ తండ్రి వెంకటేశ్వర్లు మృతిచెంది ఏడాది అవుతోంది. ఆదివారం బాధిత కుటుంబాన్ని మంత్రి సీతక్క పరామర్శించారు. మంత్రి వెంట పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడా కుల అశోక్, తదితరులు ఉన్నారు.





మంత్రి సీతక్క ఆశీర్వచనాలు

నవతెలంగాణ - ములుగు

హనుమకొండ డీఎంహెచ్ఓ డాక్టర్ అల్లెం అప్పయ్య కుమారుడి వివాహం ములుగు లీలా గార్డెన్‌లో, ఇంచెర్ల ఎంఆర్ గార్డెన్‌లో తొడుసు వేణు యాదవ్ వివాహం, నర్సింగ పూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు పుణ్యమూర్తి సంపత్ చెల్లలు వివాహం ఆదివారం ఘనంగా జరిగింది. ఆయా కార్యక్రమాల్లో మంత్రి డాక్టర్ సీతక్క పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. మంత్రి వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ములుగు జిల్లా కన్నాయిగూడెం మండల కేంద్రంలోని కంతనపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చింత సుధాకర్ కూతురు సౌమ్య సారీ ఫంక్షన్‌కు మంత్రిసీతక్క హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. పార్టీ మండల అధ్యక్షులు ఎండి అప్సర్ పాషా, మండల ఇన్చార్జి జాడి రాంబాబు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగ కళ్యాణి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు గుడ్ల దేవేందర్, జిల్లా, మండల అనుబంధ సంఘాల అధ్యక్షులు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి బీఆర్ఎస్ పరామర్శ


నవతెలంగాణ -తాడ్వాయి



మండల కేంద్రానికి చెందిన ఆదివాసి నాయకుడు ఇర్ప సారంగపాణి మాతృమూర్తి ఇర్ప సమ్మక్క ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పిటిసి రామ సహయం శ్రీనివాస్ రెడ్డి బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి పరామర్శించారు. అనం తరం 25 కేజీల బియ్యం, రూ.2500 ఆర్థిసాయం, నిత్యవసర సరుకులు అం దజేశారు. మాజీ జెడ్పిటిసి రామసహాయం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సమ్మక్క కుటుంబానికి బీఆర్ఎస అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం లో తాడ్వాయి మాజీ ఉపసర్పంచ్ ఆలేటి ఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు చల్ల రజినీకాంతరెడ్డి, యూత్ సభ్యులు శ్రావణ్, అల్ల నితిన్, పోలు దాసరి రంజిత్, నవీన్, కామారం సోలం రాము, విజయ్, రవి, గంట మనోజ్ రెడ్డి, శిరోజిరెడ్డి, నవీన్, కుక్కల చందు, గట్టు వంశీ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ఆశీర్వచనాలు

నవతెలంగాణ-మహదేవపూర్



భూపాలపల్లి అడిషనల్ ఎస్పీ బోనాల కిషన్ కుమారుని వివాహం హన్మకొండలో ఆదివారం జరిగింది. మహాదేవపూర్ గ్రామ వాస్తవ్యులు బెంటీరి దేవరావు కుమారుని వివాహం జరిగింది. ఆయా కార్యక్రమాలకు మహాదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కోట రాజబాపు పిఏసిఎస్ మాజీ చైర్మన్‌లు చల్ల తిరుపతి రెడ్డి ,ఎనమంద్ర వామాన్‌రావు, మాజీ ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్, మాజీ జెడ్పిటిసి భర్త గుడాల శ్రీనివాస్, పార్టీ మండల ఉపాధ్యక్షులు కోట సమ్మయ్య, కుంభం రమేష్ రెడ్డి తోపాటు మండలంలోని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



క్వింటాల్‌కు రూ.25 వేలు చెల్లించి కొనుగోలు చేయాలి : సీపీఐ

నవతెలంగాణ - ములుగు

పత్తి పంటను సీసీఐ ద్వారా మిర్చి పంటను మార్కొఫెడ్ ద్వారా క్వింటాకు రూ.25 వేలు చెల్లించి కొనుగోలు చేయాలని సీపీఐ నాయకులు కోరారు. ఆదివారం మంత్రి సీతక్కకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజాద్ పాషా మాట్లాడుతూ ములుగు జిల్లాలో సుమారు 20,000 ఎకరాలలో పత్తి పంట సాగు అవుతుందన్నారు. సీసీఐ గత రెండు నెలలుగా కొనుగోలు చేసి, గత వారం రోజులుగా బంద్ చేయడంతో రైతులు స్థానిక వ్యాపారస్తులకు అమ్ముకొని మద్దతు ధర రాక నష్టపోతున్నారన్నారు. సీసీఐని పునరుద్ధరించి రైతుల వద్ద ఉన్న పత్తిని కొనుగోలు చేయాలని కోరారు. ములుగు జిల్లాలో సుమారు 25 వేల ఎకరాల్లో మిర్చి పంట సాగుతుందన్నారు. మిర్చికి ఎకరానికి సుమారు రెండు లక్షల పెట్టుబడితో ఖర్చవుతుందన్నారు. మార్కెట్‌లో గిట్టుబాటు ధర రాక రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. మిర్చి పంటను మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసి క్వింటాకు రూ.25వేల ధర చెల్లించాలని అన్నారు. ములుగు ప్రాంతంలో శీతల గిడ్డంగులను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు బోడ రమేష్, గొంది సాంబయ్య, తిరుపతి, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

పూల రవీందర్ గెలుపు బహుజనుల ఉద్యమాలకు దిక్సూచి కావాలి

మున్నూరు కాపు సంఘం

నవతెలంగాణ - ములుగు

బహుజన ఉపాధ్యాయ ఎన్నికల అభ్యర్థి పూల రవీందర్ గెలుపు బహుజనుల ఉద్యమాలకు దీక్షూచి కావాలని మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ సర్దార్ పుటం పురుషోత్తమరావు పటేల్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో నల్లెల కుమారస్వామి గృహంలో ఆదివారం జిల్లా అధ్యక్షులు పిట్టల మధుసూదన్ పటేల్ అధ్యక్షతన మున్నూరు కాపు ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పురుషోత్తమరావు పటేల్ హాజరై మాట్లాడారు. బహుజనుల ఐక్యత, రాజ్యాధికారం వైపు అడుగులు వేయాలని, దీనికి పూల రవీందర గెలుపు చిహన్నం కావాలని అన్నారు. ఈ సమావేశంలో గండ్రత్ విజయాకర్, నల్లేల భరత్ కుమార్, గుండ బిక్షపతి, పొడల ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఆల్ ఇండియా ఆదివాసీ ఎంప్లాయిూస్ ఫెడరేషన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెండ్‌గా కొమురం ప్రభాకర్

నవతెలంగాణ - ములుగు

అల్ ఇండియా ఆదివాసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెండ్ గా కొమురం ప్రభాకర్‌ను ఆదివారం గిరిజన భవన్‌లో జరిగిన సమావేశంలో ఏఐఏఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కోటే రవి, ఎఫ్ఎస్ఓ ములుగు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నిక చేస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. కొమురం ప్రభాకర్ ఐటిడిఏలో పెసా కో- ఆర్డినేటర్‌గా పనిచేస్తూ ఆదివాసీ హక్కుల కొరకు, ఉద్యోగుల సంక్షేమం కొరకు పనిచేస్తున్నందుకు అతనిని కార్యనిర్వాహక అధ్యక్షులు గా ఎన్నుకోవడం జరిగిందని రాష్ట్ర అధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు మంకిడి రవి తెలిపారు. కొమురం ప్రభాకర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నుకొన్నందుకు అందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు పోదేం క్రిష్ణ ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ ఐలబోయిన వీరయ్య , జిల్లా అధ్యక్షులు మంకిడి రవి, అల్లెమ్ భాస్కర్ కోశాధికారి, సోస్టల్ మీడియా ఇంచార్జి చందా మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

పెట్రోల్ బంక్‌లో మౌలిక సదుపాయాలు లేవు

కేవీపీఎస్ మండల కార్యదర్శి జన్ను దేవేందర్

నవతెలంగాణ - ములుగు

జాకారం పెట్రోల్ బంకులో కనీస మౌలిక సదుపాయాలు లేక అక్కడ ఉన్న కార్మికులుఅనేక ఇబ్బందులు పడుతున్నారని కేవీపీఎస్ మండల కార్యదర్శి జన్ను దేవేందర్ అన్నారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. జాకారం సోషల్ వెల్ఫేర్ పాఠశాల ఎదురుగా ఉన్న హెచ్పి పెట్రోల్ బంకులో కార్మికులకు కనీస మౌలిక సదుపాయాలు లేవన్నారు. బంకులో పైన కప్పు లేదని, వర్కర్లకు మరుగుదొడ్లు లేవని, సమస్యలు పరిష్కరించాలని కోరారు. లేదంటే పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.